**WANTED**

**జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.**

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
**9492580091**

Facebook.varadhi telangana

# విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి : 1
సంచిక : 64
శనివారం
09.11. 2024

## జస్టిస్ చంద్రచూడ్‌కు ఘనంగా వీడ్కోలు

**10న పదవీ విరమణ చేయనున్న చీఫ్ జస్టిస్** 02



## మూసీ ప్రక్షాళన ఎట్టి పరిస్థితుల్లో ఆగదు..!



మూసీ పునరుజ్జీవన పాదయాత్రను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. సంగెంలోని మూసీనది ఒడ్డున ఉన్న శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను మొదలుపెట్టారు. యాదాద్రి జిల్లా వలిగొండ మండలం సంగెం నుంచి భీమలింగం వరకు సుమారు 2.5 కి.మీ మేర పాదయాత్ర కొనసాగనుంది. మూసీ పునరుజ్జీవ యాత్రలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు సీఎం వెంట ఉన్నారు. వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ పాదయాత్ర చేపట్టారు.

### మూసీ పునరుజ్జీవన పాదయాత్ర షురూ

**సంగెం మూసీనది ఒడ్డున శివలింగానికి సీఎం ప్రత్యేక పూజలు**

- బుల్డోజర్లకు ఎవరు అడ్డువస్తారో రండి
- మోడీ గంగను శుద్ధి చేస్తే..
  మనం మూసీని బాగు చేసుకోవద్దా?: సీఎం
- రేవంత్‌రెడ్డి వెంట నడిచిన పలువురు మంత్రులు



### ఒక్కరోజైనా నిర్బంధాలు లేకుండా పాలించండి

- గురుకులాల్లో పరిస్థితి అధ్వానం
- మాజీ మంత్రి హరీశ్‌రావు

.. 3లో

### మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్లు గుంపు మేస్త్రీ పాలన

- నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగం..ఆగం
- గోల్నాక గొల్లుమంది.. దిలుసుఖ్‌నగర్ ఢీలా పడ్డది
- ఎక్స్ వేదికగా రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం



.. 3లో



### ఇక యాదాద్రి కాదు.. యాదగిరి గుట్టనే

**టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట బోర్డు తిరుమల స్థాయిలో ఉండాలి**

- గో సంరక్షణకు ప్రత్యేక పాలసీ
- బంగారు తాపడం పనులు పూర్తి చేయాలి
- వైటీడీఏ అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి
- స్వామిని దర్శించుకున్న సీఎం

.. వివరాలు 2లో

### ఆలయాలపై దాడులు చేసే వారందరిపై పిచ్చోళ్లుగా ముద్ర వేస్తరా?

- ఆలయాలను ధ్వంసం చేసే వాళ్లపై కఠిన చర్యలు: బండి



.. 3లో

### కేటీఆర్ కళ్లు నెత్తికెక్కినయ్.. కిందకు దించుతా..

- కేటీఆర్‌తో రేవంత్ కాంప్రమైజ్
- కేటీఆర్‌తో పోలిస్తే హరీష్ క్రెడిబిలిటీ ఉన్నోడు
- నోటీసులకు రిప్లై ఇస్తే అన్నీ మూసుకుని కూర్చున్నడు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**ములాకత్ రాజకీయాలతో రేవంత్ బిజీ**

### హ్యాపీ బర్త్‌డే రేవంత్‌జీ

హైదరాబాద్, నవంబర్ 8 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ప్రధాని మోదీ పోస్టుకు సీఎం రేవంత్ స్పందించారు. మీ విషెస్‌కు ధన్యవాదాలు అని పేర్కొన్నారు.



### కాంగ్రెస్‌ను దేశం పూర్తిగా తిరస్కరించింది

- అది ఆల్‌ఇండియా కాంగ్రెస్ కాదు
- హస్తం పార్టీ పరాన్నజీవిగా మారింది
- కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డ ప్రధాని మోదీ

02

### నిరుద్యోగులపై సైబర్ నేరగాళ్ల వల

**ఉద్యోగాల పేరుతో భారీగా వసూళ్లు**

**కంబోడియా తరలించి సైబర్ నేరాల ఉచ్చులోకి దింపేపని**

**హైదరాబాద్, నవంబర్ 8 :** తెలంగాణలో సైబర్ క్రైమ్ నేరాల కోసం ఓ ముఠా నిరుద్యోగులకు వల వేసి కంబోడియా తరలిస్తుంది. కంబోడియాలో ఉద్యోగాల పేరిట చేర్చుకున్న తర్వాత వారిని బలవంతంగా సైబర్ క్రైమ్ నేరాలు చేయాలని మిగతా 2 లో



### సమగ్ర సర్వేతో సామాజిక వివక్ష రూపుమాపు

**మాజీ ఎంపీ వి.హనుమంతరావు** 02



### తోపులాటలో ఇరుక్కపోయిన మంత్రి సురేఖ

- ఎంతో శ్రమించి బయటకు తీసుకొచ్చిన పోలీసులు



.. 2లో

# కేటీఆర్ కళ్లు నెత్తికెక్కినయ్.. కిందకు దించుతా..

హైదరాబాద్, నవంబర్ 8 : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి సీఎం అయితే, కేసీఆర్ కొడుకు యాక్టింగ్ సీఎంగా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. కేటీఆర్‌తో రేవంత్ రెడ్డి రాజీ పడ్డారని, అందుకే ఈ ఫార్ములా రేస్, రేవ్ పార్టీ, డ్రగ్స్, కాళేశ్వరంసహా అన్ని స్కాంలలో కేటీఆర్ ప్రధాన నిందితుడుని తేలిన తరువాత కూడా ఆయనను అరెస్ట్ చేయకుండా మీన మేషాలు లెక్కిస్తున్నారని అన్నారు. "ఒకనాడు జన్వాడ ఫాంహౌజ్‌పై డ్రోన్ ఎగిరేశారనే కారణంతో నీ బిడ్డ పెళ్లిని కూడా చూడనీయకుండా నిన్ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టిన్రు. అట్లాంటిది ఇయాళ బయటపడుతున్న స్కాంలన్నింట్లోనే కేసీఆర్ కొడుకు ముద్దాయి అని తేలిన తరువాత కూడా ఎందుకు జైల్లో పెడతలేవ్. ఎందుకీ మీనమేషాలు"అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చిన బండి సంజయ్ కొద్దిసేపు మీడియా మిత్రులతో ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, రేవంత్ కాంప్రమైజ్ అయ్యారని.. అందుకే మొన్నటి జన్వాడా కేసును గాలికి వదిలేశారంటూ విమర్శలు గుప్పించారు. తెలంగాణలో యాక్టివ్ సీఎం కేటీఆర్ అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటై బీజేపీని మీడియాలో లేకుండా చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ గురించి ఆలోచించే వారెవరూ లేరన్నారు. కాంగ్రెస్‌ను గద్దె దింపే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉంటారో పోతారో అనే భయం కేటీఆర్‌కు ఉందన్నారు. ప్రజా సమస్యల మీద కేసీఆర్ స్పందించడం లేదని.. కేటీఆర్ బామ్మర్ది అరెస్ట్ అయితే అధికారులకు ఫోన్ చేస్తారా అంటూ మండిపడ్డారు. కేటీఆర్ బామ్మర్ది మీద కేసు అయితే ఎమ్మెల్యేలు అంతా వెళ్తారని.. కానీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసు నమోదు అయితే మాత్రం వారిని పరామర్శించరన్నారు. అభ్యర్థి లేడు కాబట్టే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉంటుందంటూ వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లు, ఆటో వాళ్ల పొట్ట కొట్టింది బీఆర్ఎస్సే అని.. మళ్ళీ వీరే వారి పట్ల సానుభూతి చెప్పేందుకు వెళ్తే వారు నమ్ముతారా అని నిలదీశారు. అందుకే కేటీఆర్‌ను అడ్డుకుంటున్నారన్నారు. ఆందోళనకారులు కూడా ఆలోచించాలన్నారు. బీఆర్ఎస్ వాళ్ళను ఉద్యమాలకు పిలిస్తే మీరే నష్టపోతారన్నారు. బీఆర్ఎస్‌లో హరీష్ రావు ఎంతో కొంత క్రిడిబులిటీ కలిగిన నాయకులని.. అయితే కేటీఆర్ అహంకారి అంటూ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తమాషాలు మానేయాలని హితవుపలికారు. ప్రధాని గురించి కూడా ఏకవచనంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్రమంగా సంపాదించిన డబ్బు వల్లే అహంకారం పెరిగిందని.. ఆయన కళ్ళు నెత్తికెక్కాయంటూ విరుచుకుపడ్డారు. బండి సంజయ్, రేవంత్ ఒక్కటేనని సోషల్ మీడియా ద్వారా కేటీఆర్



నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. " కేటీఆర్ గత చరిత్ర ఏంటి.. గతంలో నీవు మీ నాన్న చేసిన వ్యాపారం ఏంటి. ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయి. కేటీఆర్‌కు రాజ్‌భవన్ అంటే గౌరవం లేదు. కేటీఆర్ ఆయనకి ఆయనే మలేసియా పారిపోయాడు అని ప్రచారం చేసుకున్నాడు. నీవు మలేషియా పారిపోయావ్ అనేది ఎంత నిజమో... రాజ్‌భవన్ వేదికగా నీ మీద కుట్ర జరిగింది అనేది అంతే నిజం అయ్యి ఉండొచ్చు. బీజేపీలోకి హరీష్ రావు వస్తానంటే తీసుకోవడం.. నా ఒక్కడి నిర్ణయం కాదు. మాది ఏక్ నిరంజన్ పార్టీ కాదు.. పార్టీలో అంతా కలిసి నిర్ణయం తీసుకోవాలి" అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

# మోకాలికి దెబ్బ తగిలితే..

## బోడి గుండుకు కుట్లు వేసినట్లు గుంపు మేస్త్రీ పాలన

- నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగం..ఆగం
- గోల్నాక గొల్లుమంది.. దిలుసుఖ్‌నగర్ ఢీలా పడ్డది
- ఎక్స్ వేదికగా రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం



**హైదరాబాద్, నవంబర్ 8 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ యాత్రపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు గుంపు మేస్త్రీ పాలన తీరు ఉందని విమర్శించారు. హైదరాబాద్‌లో మూసీ బాధితులు ఉంటే.. నల్లగొండలో మూసీ పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కూల్చిన ఇండ్లెక్కడ, కాలిన కడుపులెక్కడ, నువ్ తిరుగుతున్న ప్రాంతం ఎక్కడ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగమైందని, గోల్నా క గొల్లుమంటుందని, దిలుషుక్ నగర్ ఢీలా పడింద న్నారు. నీ కుట్రలకు అంబర్ పేట్, అత్తాపూర్ అతలాకుతలం అవుతుంటే.. నీ పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నది ఎక్కడని ప్రశ్నించారు. అయ్యా సంబరాల రాం బాబు.. నీ అన్యాయానికి ఆవేధనలు, ఆవేశాలు, ఆక్రందనలు వినిపిస్తున్నవి, కనిపిస్తున్నవి అక్కడ కాదు.. రా ఇటు వైపు రా ఇక్కడ చెయ్యి నీ పాదాల మీద యాత్ర అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. తేలు మంత్రం రానోడు పాము కాటుకు మంత్రం ఏసినట్లు.. పాలన తెల్వని నీకు పగ్గాలు అప్పగిస్తే ప్రజల బతుకుల్ల మన్ను పోసినవ్ అంటూ మండిపడ్డారు."మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు ఉంది గుంపు మేస్త్రీ పాలన తీరు హైదరాబాద్ లో మూసి బాధితులు ఉంటే-నల్గొండలో మూసి పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించారు.

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ జన్మదినోత్సవ శుభాకాంక్షలు

సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని, మీ ప్రభుత్వ ఏజెన్సీలు ఎప్పుడైనా రావచ్చంటూ ట్వీట్ చేశారు. విచారణకు వచ్చిన సిబ్బందికి చాయ్, ఉస్మానియా బిస్కెట్లు ఇస్తానని తెలిపారు. వారు కోరితే మీ బర్త్‌డే కేక్ కూడా కట్‌చేయిస్తానని చెప్పారు. కాగా, అరెస్టు భయంతో కేటీఆర్ మలేషియా వెళ్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ న్యూస్‌పేపర్ రాసుకొచ్చిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్ చేసిన ట్వీట్‌ను ఆయన కేటీఆర్ ట్యాగ్ చేశారు. కేటీఆర్ ప్రతిష్ఠను మసకబార్చేందుకు ఇదంతా చేస్తున్నారని మాకు తెలుసని, జర్నలిజాన్ని జోక్‌గా మార్చవద్దంటూ క్రిషాంక్ అందులో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో చాయ్ తాగుతూ ఈ వార్తను చదువుతూ ఉంటారని చెప్పారు.

# మేఘా కృష్ణారెడ్డికి అనుకూలంగా సీఎం

**హైదరాబాద్, నవంబర్ 8 :** సీఎం రేవంత్‌రెడ్డి తనను అరెస్ట్ చేయించేందుకు ఉవ్విళ్లూరుతున్నాడని విమర్శించారు. మేఘా కృష్ణారెడ్డికి అనుకూలంగా సీఎం వ్యవహార శైలి ఉందని అన్నారు. ఈ విషయమై ఎక్స్ వేదికగా రేవంత్‌రెడ్డికి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'దమ్ముందా..?' అంటూ పలు ప్రశ్నలు వేశారు. 'మేఘా కృష్ణారెడ్డిని సుంకిశాల ఘటనలో బ్లాక్ లిస్ట్ చేసే దమ్ముందా..?' అని ప్రశ్నించారు. 'మేఘా కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసే దమ్ముందా..?' అని ఎక్స్ వేదికగా క్వశ్చన్ చేశారు. 'దమ్ముందా ఆ ఆంధ్రా కాంట్రాక్టర్‌ను ఆయన ఈస్టిండియా కంపెనీని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి తీసివేయడానికి..? దమ్ముందా లేదా..?' అంటూ ప్రశ్నలు సంధించారు. 'సీఎం అయ్యి ఉండి మేఘాకు గులాంగిరీ చేస్తున్నావా..?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ లోపాల గురించి ప్రశ్నించే శక్తి రావడానికి మీకింకా ఎంత సమయం పడుతుంది..?' అని కేటీఆర్ ఆంగ్లంలో ప్రశ్న వేశారు. 'తెలంగాణకు తొలి ప్రాధాన్యం అనే ఆలోచన రావడానికి మీకు ఇంకా ఎన్ని రోజులు కావాలి..?' అని నిలదీశారు. ఈ పోస్టుతోపాటు 'సుంకిశాల ఘటనలో కాంట్రాక్టర్‌పై చర్యలేవీ' అనే శీర్షికతో ప్రచురితమైన పత్రికా క్లిప్పింగ్‌ను కేటీఆర్ జత చేశారు.

### ఆలయాలపై దాడులు చేసే వారందరిపై

# పిచ్చోళ్లుగా ముద్ర వేస్తరా?

- కాంగ్రెస్‌కు హిందువులు ఓట్లేయలేదా?
- ఏడాదిలో వందకుపైగా ఆలయాలను ధ్వంసం చేసినా పట్టించుకోరా?
- సీఎంగారూ... మీ పుట్టినరోజు నూరేళ్లు హాయిగా ఉండండి
- బండి సంజయ్ కుమార్ హెచ్చరిక
- శంషాబాద్ ఎయిర్ పోర్టు కాలనీలో హనుమాన్ ఆలయం సందర్శనం



**హైదరాబాద్, నవంబర్ 8 :** కాంగ్రెస్ పాలనలో హిందూ దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ఆలయాలపై దాడులు చేస్తున్న వారిని పిచ్చోళ్లుగా ముద్రవేసి వదిలేస్తున్నారని ధ్వజమెత్తారు. కేవలం హిందూ దేవాలయాలు, హిందువులపై మాత్రమే పిచ్చోళ్లు దాడులు చేస్తరా? ఇతర ప్రార్ధన మందిరాల జోలికి వెళ్లరా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి హిందువులు ఓట్లేయలేదనుకుంటున్నారా? ఒక వర్గం ఓట్ల కోసం దేవాలయాలపై, హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోరా? అని ప్రశ్నించారు. ఇకపై ఆలయాలపై దాడులు చేస్తే కఠిన చర్యలుంటాయని సీఎం హెచ్చరికలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హిందువులంతా ఏకమై ప్రభుత్వంపై తిరగబడే రోజులు వస్తాయని హెచ్చరించారు. శుక్రవారం శంషాబాద్ ఎయిర్ పోర్టు కాలనీకి వచ్చిన బండి సంజయ్ కుమార్ స్థానిక బీజేపీ నేతలతో కలిసి హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం నవగ్రహాల ధ్వంసంపై ఆరా తీశారు. అనంతరం బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాశ్ రెడ్డి, అధికార ప్రతినిధి జె. సంగప్పతోపాటు స్థానిక నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు.. కాంగ్రెస్ పాలనలో హిందువులకు, దేవాలయాలకు రక్షణ లేకుండా పోయింది. ఏడాదిలో వరుసగా ఆలయాలపై దాడులే నిదర్శనం. భాగ్యనగరంలోని సంతోష్ నగర్ రక్షాపురంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం చేస్తే చర్యల్లేవ్... గోషామహల్ నియోజకవర్గంలో దుర్గామాత విగ్రహాన్ని ధ్వంసం చేస్తే చర్యల్లేవ్... మాసబ్ ట్యాంక్ వద్ద దుర్గామాత విగ్రహం ఎదుట గోవు మాంసం పడేసి అపవిత్రం చేస్తే చర్యల్లేవ్.. అంబర్ పేట లో మహంకాళి అమ్మవారి విగ్రహం ధ్వంసం చేస్తే చర్యల్లేవ్.. పంజాగుట్టలో పోచమ్మ తల్లి విగ్రహాన్ని ధ్వంసం చేస్తే చర్యల్లేవ్.. సికింద్రాబాద్ కుమ్మరి వాడలో ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేస్తే చర్యల్లేవ్... ఇక్కడ శంషాబాద్ హనుమాన్ టెంపుల్ లో నవగ్రహాలను ధ్వంసం చేస్తే చర్యల్లేవ్. ఇగ రాష్ట్రవ్యాప్తంగా హిందువులపై దాడులు చేస్తే చర్యలు అసలే లేవు... ఇగ రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలపై జరుగుతున్న దాడులకు లెక్కలేదు....శామీర్ పేట తూంకుంట లో వినాయకుని విగ్రహాన్ని ధ్వంసం చేస్తే పట్టించుకోరు. మేడ్చల్ లో రాముల వారి విగ్రహాన్ని కూల్చేస్తే చర్యల్లేవ్. కామారెడ్డి జిల్లా కేంద్రంలో దేవత మూర్తి విగ్రహాలను అధికారులు కూల్చేసి హిందువులపై దాడి చేస్తే పట్టించుకోరు. మెదక్ జిల్లా రాయలపూర్ గ్రామంలో హనుమాన్ విగ్రహాన్ని బావిలో పడేస్తే చర్యల్లేవ్. సిద్దిపేట జిల్లా వర్గల్ లో పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని ధ్వంసం చేస్తే చర్యల్లేవ్.. దుండిగల్ లో అమ్మవారి విగ్రహం, బొల్లారంలోని బొంతపల్లి లో హనుమాన్ విగ్రహం, మక్తల్ పట్టణంలో గణేష్ విగ్రహాలను, వికారాబాద్ జిల్లా కోటిపల్లి లో నవగ్రహాలను, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో వినాయక విగ్రహాలను ధ్వంసం చేశారు. నిజామాబాద్ జిల్లా దోస్ కల్ లో అమ్మవారి విగ్రహాలను, మహేశ్వరం నియోజకవర్గంలోని గట్టుపల్లిలో హనుమంతుడి ఆలయాన్ని ధ్వంసం చేస్తే అసలే చర్యల్లేవ్.. ఇట్లా చెప్పుకుంటూ కాంగ్రెస్ 10 నెలల పాలనలో వందకుపైగా ఆలయాలను ధ్వంసం చేశారు. హిందువులపై దాడులు చేశారు.. నేనడుగుతున్నా....దేవాలయాలపై దాడులు చేసేటోళ్లను పిచ్చోళ్లని ముద్ర వేసి వదిలేస్తారా? పిచ్చోళ్లకు హిందూ దేవాలయాలపైనే దాడులు చేస్తారా? ఇతర ప్రార్థనా మందిరాల జోలికి వెళ్లరా? లవ్ జిహాద్, జిహాద్, ఆలయాల ధ్వంసం పేరుతో హిందువులపై దాడులు జరుగుతున్నయ్. కాంగ్రెస్ పాలనలో హిందువులకు రక్షణ లేకుండా పోయింది. ఇది మంచి పద్ధతి కాదు.. దేవాలయాలపై దాడులు జరుగుతుంటే మీరు చర్యలు తీసుకోరా?... మేం మాట్లాడితే దాడులు చేస్తరా? తమకు తాము రక్షించుకోవడానికి హిందువులంతా రక్షక దళాలు ఏర్పాటు చేసుకోవాల్సిన దుస్థితి పరిస్థితి వచ్చింది. రోడ్డుపైకి ఎక్కి ఆందోళన చేసే స్థాయికి వచ్చారు. కాంగ్రెసోళ్లకు హిందువులు ఓట్లేయలేదా? వాళ్ల పక్షాన మాట్లాడాల్సిన అవసరం లేదా? ఒక వర్గం ఓట్ల కోసం హిందువులపై దాడులు చేస్తున్నా, ఆలయాలను ధ్వంసం చేస్తున్నా పట్టించుకోరా?పరిస్థితి ఇట్లనే ఉంటే హిందువులు కాంగ్రెస్ పార్టీపై తిరగబడే పరిస్థితి వచ్చింది... అది రాకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నా.. ఇయాళ సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు... ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నా. ఈ సందర్భంగా హిందూ దేవాలయాల జోలికి పోతే కఠినాతికఠినంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా... అదే సమయంలో హిందువులందరికీ విజ్ఞప్తి చేస్తున్నా... ఈ దాడులను ఇంకా భరిద్దామా? తెలంగాణలో హిందువుల పరిస్థితి ఏ విధంగా తయారైందో ఆలోచించండి. దేవాలయాలు ధ్వంసమైతే బిచ్చమేస్తాం... చూసుకోండని ప్రభుత్వం భావిస్తోంది. మీరు వేసే బిచ్చంతో ఆలయాలను నడిపే పరిస్థితి హిందువులకు ఉందనుకుంటున్నారా? మీరు ఇట్లనే ఉంటే మేం కూడా ప్రజాస్వామ్యబద్దంగా ఎదుర్కొంటాం. ఏం చేయాలో అది చేస్తాం. అంత వరకు పరిస్థితి తీసుకురానీయొద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నా. రోహింగ్యాలకు షెల్టర్ ఇచ్చింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులే. శాంతి భద్రతల అంశం రాష్ట్ర పరిధిలోనే ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి.

### గురుకులల్లో విద్యార్థులు చస్తుంటే

# బర్త్‌డే వేడుకలా

**బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్**

**హైదరాబాద్, నవంబర్ 8 :** రేవంత్ రెడ్డి బర్త్‌డే వేడుకలు అన్ని గురుకుల పాఠశాలల్లో అధికారికంగా నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పడాన్ని ఖండిస్తున్నామని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఉపాధ్యక్షుడు తుంగబాలు, రఘురాంతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా పని చేసిన పొన్నం ప్రభాకర్‌కు నిబంధనలు తెలియవా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బర్త్ డే వేడుకలు గురుకుల పాఠశాలల్లో ఎందుకు చేయాలన్నారు. రాష్ట్రంలో అన్ని గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు దవాఖాన పాలు అవుతున్నారు. ప్రాణాలు కోల్పోతున్నారు. అయినా కూడా గురుకుల పాఠశాలలపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రివ్యూ చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో సమస్యలు అడిగి తెలుసుకుంటామని, సమస్యల దరఖాస్తులను కేటీఆర్, ప్రభుత్వానికి ఇస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని వ్యవస్థలను కుప్పకూలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ప్రభుత్వ పాలన

# మారడం లేదు

## గురుకులాల్లో పరిస్థితి మరీ అధ్వానం : హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 8 :** గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనల పట్ల మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుస ఫుడ్ పాయి-జన్ ఘటనలు జరుగుతున్నా, ప్రభుత్వ తీరు మారడం లేదని.. గురుకుల విద్యార్థుల కష్టాలు తీరడం లేదని అన్నారు. ఇప్పటికీ అదే నిర్లక్ష్యం, అదే అలసత్వం కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజనింగ్ వల్ల మంచిర్యాల గిరిజన గురుకులంలో 12 మంది విద్యార్థినులు ఆసుపత్రి పాలైన ఘటన గడిచి 24 గంటలు కూడా కాకముందే, మరోసారి వాంతులు, కడుపునొప్పితో విద్యార్థులు ఆసుపత్రికి చేరుకున్న పరిస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు సరైన వైద్యం అందించలేని దుర్మార్గ దుస్థితికి ఈ ప్రభుత్వం చేరుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గాడి తప్పిన పాలనకు వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు నిదర్శనంగా నిలుస్తున్నాయని అన్నారు. నిర్మల్, వాంకిడి, మంచిర్యాల గురుకులాల్లో ఇప్పటి వరకు మొత్తం 94 మంది ఆసుపత్రుల పాలవ్వగా, ఇంద్రవెల్లి, నిర్మల్ గురుకులాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జ్వరంతో ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న వాంకిడి గురుకులానికి చెందిన ముగ్గురు విద్యార్థుల పరిస్థితి ఇంకా అలాగే ఉందని.. అయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని మండిపడ్డారు. మొద్దు నిద్ర వీడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను పోను బిడ్డో సర్కారు దవాఖానకు అనేది ఏండ్ల నుంచి వస్తున్న కాంగ్రెస్ పాలన మార్క్ అయితే, ఇప్పుడు నేను పోను బిడ్డో గురుకుల పాఠశాలకు అనేది కాంగ్రెస్ సర్కారు నయా మార్క్ గా మారిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆసుపత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, పతనమవుతున్న గురుకులాలపై సమీక్ష నిర్వహించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఒక్కరోజైనా నిర్బంధాలు లేకుండా పాలించండి

## మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



**హైదరాబాద్, నవంబర్ 8 :** సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కనీసం మీరు పుట్టిన ఈ ఒక్క రోజైనా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు లేకుండా పాలన కొనసాగించాలని కోరుకుంటున్నానని చెప్పారు. సీఎం ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అక్రమ అరె-స్టులు, నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, భూపాల్ రెడ్డి సహా ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్టులు చేసినంత మాత్రాన సీఎం పాదయాత్రకు ప్రజల మద్దతు లభించదని విమర్శించారు. ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ మురికి కూపంగా మారడానికి 50 ఏండ్ల కాంగ్రెస్ పాలన కారణం కదా అని ప్రశ్నించారు. పాదయాత్ర కాదు, పాప పరిహారయాత్ర చేసినా మీ కాంగ్రెస్ పార్టీ పాపం పోదన్నారు. . పేదల గూడు కూల్చింది ఒక దగ్గర, పాదయాత్ర చేసేది మరొక దగ్గరని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఇండ్లు కూల్చి, నల్లగొండలో పాదయాత్ర చేస్తారా అని నిలదీశారు. దమ్ముంటే.. హైదరాబాద్ నుంచి పాద యాత్ర మొదలు పెట్టాలని సవాల్ విసిరారు. మీ పాదయాత్రకు ప్రజల మద్దతే ఉండి ఉంటే, ఈ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎందుకని రేవంత్ రెడ్డిని నిలదీశారు. మీ 11 నెలల పాలనే కాదు, మీ పాదయాత్ర కూడా నిర్బంధాల మధ్య కొనసాగుతుండడం దురదృష్టకరమంటూ విమర్శించారు. అరెస్టులు, అక్రమ నిర్బంధాలు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# విద్యా వైద్యరంగాలపై నిర్లక్ష్యం తగదు !

అందరికీ ఉచిత విద్య, వైద్యం అన్నది ఎండమావిగానే మారుతోంది. ఈ రంగాలపై బడ్జెట్ కేటాయింపులు పెంచి బలోపేతం చేద్దామన్న ఆలోచన ఏ ప్రభుత్వానికి ఉండడం లేదు. అదితెలంగాణ కావచ్చు, ఎపి కావచ్చు..విద్యావైద్యరంగాలను అంటరానివిగా చూస్తున్నారు. ఈ రెండు రంగాల బలోపేతంతో వ్యవస్థను మార్చవచ్చు. ప్రజల్లో సామాజిక పరివర్తన తీసుకుని రావచ్చు. కానీ ఏ ప్రభుత్వం కూడా అలా చేయడం లేదు. సర్కార్ బళ్ల గొప్పదనం గురించి పదేపదే చెబుతున్న సిఎం రేవంత్రెడ్డి ఇందుకు తగ్గట్లుగా అడుగులు వేయడం లేదు. మేధావులను సంప్రదించడం లేదు. ప్రజలతో చర్చించడం లేదు. గురుకులాల వల్ల తల్లి దండ్రుల ప్రేమకు పిల్లలు దూరం అవుతున్నారంటున్న సిఎం రేవంత్ వీటిని మార్చే అవకాశం ఉన్నా అలా చేయడం లేదు. నిజానికి గతంలో ఉజ్వలంగా వెలిగిన ప్రభుత్వ స్కూళ్లు ఎందుకు వట్టి పోతున్నాయో పట్టించుకోవడం లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఒకనడా గ్రామాల వైద్య సేవలను తీర్చేవి. కానీ ఇప్పుడవి కనుమరుగు అయ్యాయి. ప్రతి గ్రామంలో స్కూళ్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తే తప్ప గ్రామాలు బలపడవు. అందిరీకి, విద్య, ఆరోగ్యం అందడం లేదని ప్రభుత్వం గుర్తించడం లేదు.

పాఠశాలలను అన్నరకాలుగా బలోపేతం చేసి, అక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన వసతి కల్పించినట్లు అయితే ఏ సమస్యా రాదు. స్కూళ్లను అన్ని విధాలుగా పటిష్టం చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న 28 సమీకృత గురుకులాల ఏర్పాటు పథకం ద్వారా విద్యారంగం బలోపేతం అవుతుందన్న మాటల్లో నిజం లేదు. పాఠశాల స్థాయిలో



విద్యను బలోపేతం చేయడం మాని ఇలాంటి గురుకులాలతో అందరికీ విద్యను అందచేయడం సాధ్యం కాదు. ఓ రకంగా చెప్పాలంటే ప్రభుత్వం అందరికీ సమాన విద్య అనే బాధ్యతల నుంచి వైదొలగడంగానే చూడాలి. కేవలం ఈ గురుకులాలతో కాంట్రాక్టర్లను బతికించడం తప్ప మరోటి కాదు. అవే డబ్బులతో గ్రామాల్లో ఉన్న స్కూళ్లను పరిశుభ్రంగా ఉంచుతూ వసతులు కల్పిస్తే అంతకు మించిన సౌకర్యాలు అక్కర్లేదు. ఇంచుమించు గత పదేళ్లుగా కేసీఆర్ అనుసరించిన సామాజిక గురుకులాలకు రేవంత్ ప్రవేశ పెడుతున్న పథాకానికి పెద్దగా తేడాలేదు. గత పదేళ్ళుగా గురుకులాల పేరుతో కేసీఆర్ చేసిన విద్యారంగ విధ్వంసానికి పాల్పడ్డారు. గురుకులాల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ప్రచారార్భాటాలతో మభ్య పెట్టారు. వాటి ఫలితమే ఇప్పుడు చూస్తున్న సమస్యలు. గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ మొదలు అన్ని సమస్యలు కెసిఆర్ ప్రభుత్వం కారణంగా చెప్పుకోవాలి. తొలుత కేసీఆర్ కేజీ టూ పీజీ అంటూ ఊదరగొట్టారు. ప్రచారం చేసి తుస్సుమనిపించారు. ఈ క్రమంలో అసలు విద్యను పక్కనపెట్టి కుల ప్రాతిపదికన గురుకులాల ఏర్పాటు చేయడం మూలంగా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. కులాల వారి విద్య వల్ల పిల్లల్లో విభేదాలు రావడం సహజంగానే ఉన్నాయి. కులమతాలకు అతీతంగా అందరికీ విద్య అన్నది కేవలం పాఠశాలల ద్వారానే సాధ్యం. దీనిపై ప్రభుత్వాలు శ్రద్ధ పెట్టడం లేదు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కూడా నేటికీ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థలు గ్రామాల్లోకి చొచ్చుకు వచ్చాయి. ఊరూరా కాన్వెంట్ స్కూళ్లకు పంపడం అలవాటు చేసుకున్నారు. మరోపక్క గురుకులాల్లో తాత్కాలిక ప్రాతిపదికన సిబ్బందిని నియమించి సరైన విద్యా సామర్థ్యాలు అందించడంలో విఫలం కావడం కారణంగా అవి కూడా కళ తప్పాయి. మరోపక్క ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సంఖ్యలో విద్యార్థులు లేక అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తరగతి గదుల్లో కాలక్షేపం చేసే పరిస్థితి కనిపిస్తోంది. ఈ పరిస్థితిని గతంలో విమర్శించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అయినా దృష్టి పెట్టలేదు. గ్రామాల్లో ఉన్న బడుల్లో సౌకర్యాలు కల్పించి, విద్యార్థుల సంఖ్య పెంచడానికి చర్యలు తీసుకోవాల్సిందిపోయి, ఈ సమీకృత గురుకులాల ఆలోచన చేయడం ద్వారా మొత్తం వ్యవస్థనే ధ్వంసం చేస్తున్నారు. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పేరుతో ఏవో వేళ్ళ మీద లెక్కపెట్టే పాఠశాలల్ని ప్రారంభించి అంతర్జాతీయ ప్రమాణాల పేరుతో వంచన చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో విద్యారంగం మరీ కుదేలవడం ఖాయం. పెద్ద సంఖ్యలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల మూతపడడానికి ఇవి తోడ్పడతాయి. విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడిచేందుకే పాలక పక్షాలు ఇలాంటి కసరత్తులు అన్నీ చేస్తున్నాయన్న భావన కలుగుతోంది. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీల మూలంగా గ్రామీణ పేదలు, మురికి వాడల ప్రజలు, సామాజికంగా వెనుకబడిన వర్గాల వారికి ఎందరికి న్యాయం జరుగుతుందీ అనేది ప్రశ్నార్థకమే!? మెరిట్ ప్రాతిపదికన ఏ కొద్దిమందికో అంతర్జాతీయ ప్రమాణాల భ్రమలో విద్యను అందిస్తామని చెప్పి మెజారిటీ వర్గాలకు అన్యాయం చేయడమే జరుగుతుంది. లక్షలాది సంఖ్యలో ఉన్న ప్రభుత్వ విద్యార్థులను గాలికొదిలి తెలివైన వారిని కొందరిని ఎంపిక చేసి మరింత మెరుగైనవారిగా మారుద్దామన్న ప్రయత్నాలు మాత్రం జరుగుతాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను మారుస్తామని ప్రకటనలు ఇచ్చారు. ఆ మేరకు నిబద్ధత కలిగిన ఆకునూరి మురళి లాంటి మాజీ ఐఏఎస్ అధికారిని చైర్మన్‌గా, తెలంగాణా రాష్ట్రంలో విద్యారంగంలో ఎంతో అనుభవం ఉన్న మేధావులను కమిటీ సభ్యులుగా విద్యా సలహా మండలిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అంతవరకు బాగానే ఉంది. మరి ఆ కమిటీ సిఫార్స్ లేకుండా విద్యార్థుల సంఖ్యను ఎలా పెంచగలుగు తుందన్నది చెప్పాలి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ పద్ధతో నడవడం మాని, ప్రజలకు అవసరపడే, అందుబాటులో ఉండే స్కూళ్లను బలోపేతం చేయాలి. అలాగే ఆరోగ్యశ్రీతో పనిలేకుండా వైద్యరంగాన్ని బలోపేతం చేయాలి. అప్పుడే సంకల్పం నెరవేరుతుంది.

# నిజాయితీ కొరవడుతున్న కేసులు

## అసలు దోషులను పట్టించుకోని బిజెపి ప్రభుత్వం



**న్యూఢిల్లీ, నవంబర్ 8 :** రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు కొనసాగుతున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. జగన్ విషయంలో చేసిన ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయ లేదని అంటుఎన్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. గతంలోనే ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అయినా.. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగపరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీల్లో ఆందోళన చెందుతున్నాయి. పొంగులేటి, గ్రంధి శ్రీనివాస్ లాంటి వారిని తప్ప పెద్ద తలకాలయ జోలికి వెళ్లడం లేదు. దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి తాజా నిదర్శనం. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడి విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రివాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ప్రత్యేకహోదా కోసం నిలదీసినందుకు ఇడి తనను వేధిస్తోందంటూ గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ఏకంగా రాజకీయాలకు గుడ్‌బై చెప్పడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించేవారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయితే, నేరం రుజువై శిక్ష పడింది మాత్రం కేవలం 10 మందికి మాత్రమే! గడిచిన 18 ఏళ్లలో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్ఏ) కింద 5,422 మందిపై ఇడి కేసులు పెట్టి దర్యాప్తు చేయగా, 23మందికి మాత్రమే శిక్ష పడింది. ఇది కేవలం 0.5శాతం మాత్రమే! దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడికి ఉండటమే కారణంగానే అంతా ఇడి అంటే భయపడుతున్నారు. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది. తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది.

# ఢిల్లీలో మరింత అధ్వానంగా గాలిలో నాణ్యత


## పలు చోట్ల ఏక్యూఐ లెవల్స్ 400లు నమోదు



**న్యూఢిల్లీ, నవంబర్ 8 :** దేశ రాజధాని ఢిల్లీలో వం-సగా ఎనిమిదవ రోజూ గాలి నాణ్యత అధ్వానంగా మారింది. పలు చోట్ల ఏక్యూఐ లెవల్స్ 400గా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. శుక్రవారం ఉదయం ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి సూచీ 383గా నమోదైంది. బవానా ప్రాంతంలో గాలి సూచీ 440గా, ముండ్కాలో 428, న్యూ మోతీ బాగ్‌లో 427, రోహిణి ప్రాంతంలో 439, పంజాబీ బాగ్‌లో 406, ఆర్కే పురంలో 406గా నమోదైంది. వీటితోపాటు ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవల్స్ 400 కంటే ఎక్కువగానే నమోదైంది. మరోవైపు కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరోవైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యమునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది. ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో గురువారం ఉదయం 9 గంటలకు గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 367కు చేరింది. కొన్ని ప్రాంతాల్లో ఇది 400కు చేరింది. ఇటీవలే కాలుష్యం కారణంగా శ్వాసకోశ వ్యాధులతో దవాఖానలకు వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నదని వైద్యులు తెలిపారు. దేశ రాజధాని నగరం ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్రంగా పతనమవుతుండటంతో కేంద్రం కఠిన చర్యలు ప్రారంభించింది. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పంట వ్యర్థాలు తగులబెట్టినవారికి విధించే జరిమానాను రెట్టింపు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం, రెండు ఎకరాల కన్నా తక్కువ భూమి గల రైతులపై పర్యావరణ నష్టపరిహారం రూ.5 వేలు విధించవచ్చు. రెండెకరాల నుంచి ఐదు ఎకరాల లోపు భూమి కలవారికి రూ.10 వేలు, ఐదు ఎకరాల కన్నా ఎక్కువ భూమి కలవారికి రూ.30 వేల వరకు విధించవచ్చు. ఢిల్లీతోపాటు దేశంలోని ఇతర నగరాల్లోనూ గాలి నాణ్యత సూచీ మోడరేట్ కేటగిరీలో నమోదైంది. ముంబై లో ఏక్యూఐ లెవల్స్ 123గా, పూణెలో 114గా రికార్డయ్యాయి. రెండు నగరాల్లో శనివారం వరకు అవి 'మధ్యస్థంగా' ఉండే అవకాశం ఉన్నట్లు స్థానిక వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక కోల్‌కతాలో ఏక్యూఐ 163గా కొనసాగుతోంది. అయితే, ట్రాఫిక్‌కు పేరు గాంచిన బెంగళూరు మహానగరంలో గాలి నాణ్యత సూచీ 'సంతృప్తికరమైన' కేటగిరీలో నమోదవడం విశేషం. నగరంలో శుక్రవారం ఉదయం ఏక్యూఐ 81గా ఉంది. లక్నోలో 159, పాట్నాలో 184, అహ్మదాబాద్‌లో 62గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి.

# బంగ్లాదేశ్‌లో హిందువుల రక్షణచర్యలు తీసుకునేలా ఒత్తిడి పెంచాలి

**న్యూఢిల్లీ, నవంబర్ 8 :** బంగ్లాదేశ్ హిందువుల పరిస్థితులపై ప్రభుత్వం, ఇక్కడి విపక్ష నేతలు పెద్దగా స్పందించడం లేదు. అక్కడ హిందువుల తమపై దాడులకు నిరసనగా ఇటీవల వరుసగా ర్యాలీలతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత్‌లో చీమ చిటుక్కుమన్నా మైనార్టీల గురించి ప్రస్తావించే ప్రపంచ దేశాలు, కమ్యూనిస్టులు కూడా స్పందించడం లేదు. బంగ్లాదేశ్ లో ఇటీవల హింసాత్మక ఘటనలకు బలైన వారి చిత్రాలు హృదయ విదారకంగా ఉన్నాయన్నారు. బంగ్లాదేశ్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు ప్రదీప్ భౌమిక్‌ను పగటి వెలుగులో క్రూరంగా హ్యాకింగ్ చేయడం నుంచి హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడం వరకు మైనారిటీలను దారుణంగా చంపడం, హిందూ మైనారిటీలపై క్రైస్తవులు, బౌద్ధులపై హింసను లక్ష్యంగా చేసుకోవడం వరకు, అహ్మదీయులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నార న్నారు. బంగ్లాదేశ్‌లో తక్షణ అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. శాంతి భద్రతలను పునరుద్ధరిం చాలని బంగ్లాదేశ్ ప్రభుత్వానికి హెచ్చరికలు చేయాలి. బంగ్లాదేశ్‌లోని మైనారిటీలు, హిందువులందరికీ భద్రత, భద్రతతో పాటు స్థిరత్వం కోసం భారత్ ఒత్తిడి పెంచాలి. బంగ్లాదేశ్‌లో హిందువుల ఆలయాలు, ఇ ళ్లు, వ్యాపార సంస్థలపై దాడిని నిరసిస్తూ ఢాకా, తదితర ప్రాంతాల్లో వేలాదిమంది హిందువులు ఆందోళనలు నిర్వహించారు. మైనారిటీలను వేధిస్తు న్న వారిపై విచారణ వేగవంతానికి ప్రత్యేక ట్రిబ్యున ళ్లను ఏర్పాటు చేయాలని, పార్లమెంటులో 10 శాతం సీట్లను మైనారిటీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో హిందువులపై హిం సాత్మక దాడులు పెరగడాన్ని నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వివిధ మానవహక్కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వద్ద కూడా ఆందోళన నిర్వహించారు. కాగా, దేశంలో మైనారిటీలపై జరుగుతున్న దాడుల్ని బంగ్లాదేశ్ తాత్కాలిక నేత మొహమ్మద్ యూనస్ ఖండించారు. హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులను కాపాడవలసిందిగా యువతను కోరారు.



# అలీఘడ్ ముస్లిం యూనివర్సిటీకి మైనార్టీ హెూదా కేసులో సుప్రీం నాలుగు తీర్పులు



**న్యూఢిల్లీ :** అలీఘడ్ ముస్లిం యూనివర్సిటీకి మైనార్టీ హెూదా కల్పించే కేసులో .. ఇవాళ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం నాలుగు రకాల తీర్పులను వెలువరించింది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నాయకత్వంలోని ఏడుగురు ధర్మాసనం ఈ తీర్పుల గురించి తెలిపింది. ఏఎంయూ కేసులో నాలుగు రకాల అభిప్రాయాలు ఏర్పడ్డాయని, దీంట్లో మూడు రకాల వ్యతిరేక తీర్పులు ఉన్నట్లు సీజే చంద్రచూడ్ తెలిపారు. మెజారిటీ తీర్పు తనతో పాటు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జేబీ పర్దివాలా, మనోజ్ మిశ్రా రాసినట్లు సీజే వెల్లడించారు. జస్టిస్ సూర్యకాంత్, దీపాంకర్ దత్త, సతీశ్ చంద్ర శర్మలు సపరేట్ తీర్పులను ఇచ్చినట్లు జస్టిస్ చంద్రచూడ్ చెప్పారు. విద్యా సంస్థ నియంత్రణ, పరిపాలన విషయంలో పార్లమెంట్‌లో చట్టం చేసినా.. ఆ విద్యాసంస్థకు ఉన్న మైనార్టీ హెూదాను రద్దు చేయరని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. పార్లమెంట్ చట్టంతో అలీఘడ్ ముస్లిం వర్సిటీ మైనార్టీ హెూదా రద్దు అయినట్లు 1968లో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టిపారేస్తున్నట్లు సీజే చంద్రచూడ్ తెలిపారు.

# విద్వేషాలు రెచ్చగొట్టే వాళ్లకు గుణపాఠం తప్పదు

## బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్

**న్యూఢిల్లీ, నవంబర్ 8 :** దేశంలో జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వాళ్లకు ప్రజలే తగిన గుణ-పాఠం చెబుతారని రాష్ట్రీయ జనతాదళ్ పార్టీ అగ్ర నాయకుడు, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ అన్నారు. విద్వేష రాజకీయాలు ఎంతో కాలం మనలేవని, జనం మధ్య విద్వేషాలను ప్రేరేపించే వారికి జనం ఫుల్ స్టాప్ పెడుతారని ఆయన వ్యాఖ్యానించారు. బీహార్‌లో నాలుగు స్థానాలకు జరుగుతున్న ఉప ఎన్నికలు, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల గురించి మీడియా అడిగిన ప్రశ్నలకు తేజస్వి యాదవ్ ఈ విధంగా స్పందించారు. బీహార్‌లో ఉప ఎన్నికలు జరుగుతున్న నాలుగు స్థానాలను తామే గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా తమ కూటమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కాగా, జార్ఖండ్ అసెంబ్లీకి ఈ నెల 13, 20 తేదీల్లో రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలతోపాటే బీహార్ సహా పలు రాష్ట్రాల్లో ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. అదేవిధంగా మహారాష్ట్రలో కూడా ఈ నెల 20న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరనుంది. ఈ నెల 23న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు.

# తెలంగాణలో బిసి కులగణన నేటి నుంచి ఇంటింటి సర్వే

**హైదరాబాద్, నవంబర్ 8 :** తెలంగాణ అసెంబ్లీలో బీసీ కులగణన 9వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. నేటినుంచి ఇంటింటి సర్వే ద్వారా వివరాలు సేకరిస్తారు. దీనిపై మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. కుల గణన చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటిని, కులాన్ని సర్వే చేసి.. ప్రజల ఆర్థిక స్థితి గతులు తెలుసుకుంటామని అన్నారు. సర్వేలో అన్ని వివరాలు పొందు పరుస్తామని.. సర్వ రోగ నివారిణిలా సర్వే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలోని సంపద, రాజ్యాధికారం జనాభా దామాషా ప్రకారం దక్కాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందు కోసమే ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే కుల గణన చేస్తామని చెప్పాం. రాష్ట్రవ్యాప్తంగా కులగణనతో పాటు సోషల్, ఎకానమిక్, ఎడ్యుకేషన్, పొలిటికల్, ఎంఎ÷-లాయిమెంట్ అంశాలపై సర్వే చేస్తాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటిని, అన్ని కులాలు, ఆర్థిక స్థితిగతలపై సర్వే నిర్వహిస్తాం. ఈ సర్వే ద్వారా సంపదను అన్ని వర్గాలకు జనాభా దమాషా ప్రకారం ఎలా పంచాలన్న దానిపై ప్రణాళికలు తయారు చేస్తాం. సామాజిక ఆర్థిక రాజకీయ మార్పునకు పునాదిగా తెలంగాణ మారబోతుందని భట్టి తెలిపారు.

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్

# ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత




**వారధి న్యూస్, వనపర్తి:** ఉచిత న్యాయ సహాయం మరియు సేవలు అందించడమే న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యమని, ప్రజలు ఈ న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్మన్ ఎం ఆర్ సునీత అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా, స్థానిక కోర్టు ప్రాంగణం నుంచి బస్టాండ్ వరకు న్యాయవాదులతో కలిసి ర్యాలీ నిర్వహించి, న్యాయ సేవల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పాటల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచేందుకు విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి సునీత మాట్లాడుతూ, న్యాయం అందరికి సమానమని, ధనిక, పేద, కులం, మతం అనే తేడాలు లేకుండా అందరికీ న్యాయ సేవలు అందాలని అన్నారు. న్యాయ సేవాధికార చట్టం ద్వారా పేదలు, మహిళలు, బాలలు ఉచిత న్యాయ సహాయాన్ని పొందగలరని వివరించారు. గ్రామీణ ప్రజలు కూడా ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు లీగల్ అథారిటీ సెల్ సెక్రటరీ రజని మాట్లాడుతూ, ప్రజలకు ఉచిత న్యాయ సేవలను అందించడం, సంక్షేమ చట్టాలు అందజేయడం, లోక్అదాలత్‌ల ద్వారా సత్వర న్యాయం కల్పించడం

నాల్సా చట్టం ప్రధాన లక్ష్యమని తెలిపారు. చట్టం ముందు ప్రతిఒక్కరూ సమానమని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కవిత, జూనియర్ సివిల్ జడ్జి రవి కుమార్, 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జానకి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్, న్యాయవాదులు మరియు న్యాయ సేవల సిబ్బంది పాల్గొన్నారు.

# షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి

- రోగుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న కలెక్టర్
- పేదలకు మెరుగైన సేవలు అందించాలి.
- ప్రసూతి విభాగంలో నెలకు 300 ప్రసూతులు జరిగేలా చూడాలి.



**వారధి న్యూస్, షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి శుక్రవారం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, ఆసుపత్రిలో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపరచాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ తనిఖీలో ఆయన ఆసుపత్రి పరిసరాలు, పార్కింగ్ స్థలం, రోగుల వార్డులు, మంచాలపై ఉన్న బెడ్ షీట్లు పరిశీలించి, పరిశుభ్రత లోపంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్య అంశంలో మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్నకు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ప్రభుత్వ వేళల్లో ప్రైవేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించినట్లు రుజువైతే ఉద్యోగాలపై ప్రమాదం ఉంటుందని సూచించారు. సిబ్బంది కొరతను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆసుపత్రి ప్రసూతి విభాగంలో నెలకు 300 ప్రసూతులు జరిగేలా ప్రణాళికలు అమలు చేయాలని, ప్రతి వారం ఆర్డీవో సరిత ద్వారా ఆసుపత్రిని తనిఖీ చేయించాలని ఆదేశించారు.
రోగులు నమ్మకంతో ఆసుపత్రికి వస్తున్నందున సిబ్బంది మర్యాదగా వ్యవహరించి, వైద్య సేవలపై వారి నమ్మకాన్ని పెంచాలని కలెక్టర్ సూచించారు.

# అంగన్వాడి టీచర్ల బదిలీలలో అధికారుల ఇష్టరాజ్యం

- నిబంధనలు తుంగంలో తొక్కి బదిలీలు.
- స్థానిక దళిత గిరిజనులకు తీవ్ర అన్యాయం.
- అంగన్వాడి టీచర్ గో బ్యాక్ అంటూ నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన
- బాధ్యులైన సిడిపిఓ ను సస్పెండ్ చేయాలి.
- దళిత గిరిజన ప్రజా సంఘాల నాయకులు ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్.

**వారధి న్యూస్ ,ములుగు ప్రతినిధి .:** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలో అంగన్వాడి టీచర్ల బదిలీలలో అధికారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించి. ప్రభుత్వ నిబంధనలను తుంగంలో తొక్కి అక్రమంగా బదిలీలు చేపట్టడం జరిగిందని దళిత గిరిజన ప్రజాసంఘాల నాయకులు ఆయా గ్రామాల ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని మానసపల్లి అంగన్వాడి సెంటర్ 1. లో శుక్రవారం గ్రామస్తులు ప్రజలు. దళిత గిరిజన ప్రజాసంఘాల నాయకులు. తరలివచ్చి నిరసన వ్యక్తం చేస్తూ. ఆందోళన చేపట్టారు. అంగన్వాడి టీచర్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వచ్చిన బదిలిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టీచర్ ను సెంటర్ నుంచి వెళ్లిపోవాలని కోరారు. అధికారులు ఇష్ట రాజ్యాంగా వ్యవహరిస్తూ దళిత గిరిజనులకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి దళిత గిరిజన ప్రజాసంఘాల నాయకులు. తెలంగాణ మాల మహానాడు. ఎమ్మార్పీఎస్. నేతకని హక్కుల పోరాట సమితి. జాతీయ మానవ హక్కుల కమిటి నాయకులు నెగరికంటి సురేష్. మదరి మదు. నరేష్. ఎలుగు శ్రీకాంత్. గంపల రవి. ఎల్లయ్య. గొట్టే రవి. లాల్యయా. ఎర్ర ముత్తయ్య. ప్రశాంత్. రాజు. కృష్ణ. సారయ్య. ఎలుగు నరేష్. గద్దల రాము. కర్రీ నరసయ్య. తోలం వెంకటనారాయణ. సోయం లక్ష్మణరావు. ఎట్టి సంతోష్. యలం వీరయ్య. సోయం నరేందర్. కుడువుల హనుమంతరావు. మహిళా సంఘం నాయకురాలు. ఎలుగు నాగమణి. సమ్మక్క. సంధ్య. లు మాట్లాడుతూ ఏటూరు నాగారం గ్రామపంచాయతీలోని మానసపల్లి వన్ 12 వ వార్డు. భూటారం. ప్రాంతంలోని దారిద్య రేఖకు దిగువనున్న దళిత గిరిజన గ్రామాలలో గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో టీచర్ ఉద్యోగాలకు స్థానిక అర్హులైన దళిత గిరిజన మహిళలు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తూ దరఖాస్తులు చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు.. ఈ క్రమంలో దళిత గిరిజనుల అమాయకత్వం ఆసరాగా చేసుకుని గుట్టు చప్పుడు కాకుండా వేరే గ్రామాలకు చెందిన అనర్హులైన గిరిజనేతరులను సిడిపిఓ తమ ఇష్టానుసారంగా నిబంధనలు తుంగంలో తొక్కి అక్రమంగా బదిలీలు చేపట్టడం జరిగిందని అన్నారు. స్థానిక గ్రామపంచాయతీ పరిధిలోని ఆయా వార్డులకు చెందిన అర్హులైన ఎస్సీ ఎస్టీలను గ్రామపంచాయతీ వార్డుల వారిగా బదిలీ చేయాల్సిన జీవో నెంబర్ 37 జీవో 4. నిబంధనలు పాటించకుండా ఎస్సీ ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేస్తూ. జిల్లా స్థాయి అధికారులను తప్పుదోవ పట్టించి స్థానికంగా ఊరు కోడలు కాకపోయినా. దళిత గిరిజనులు కాకపోయినా తమను అడిగే వారు లేరని తమ ఇష్టానుసారంగా వ్యవహరించి నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు చేపట్టడం జరిగిందని అన్నారు. తప్పుడు సమాచారంతో బదిలీపై వచ్చిన అంగన్వాడీ టీచర్ పై చర్యలు తీసుకొని . అక్రమ బదిలీలను ప్రోత్సహిస్తున్న సిడిపిఓ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇలాంటి వాటిని ప్రోత్సహించవద్దని. మంత్రివర్యులు సీతక్క ఇట్టి బదిలీలపై ప్రత్యేక దృష్టి సారించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని. మానసపల్లి భూటారం దళిత గిరిజన ప్రజలకు న్యాయం చేయాలని. అర్హులైన స్థానిక ఊరు కోడళ్ళు మహిళలకు అవకాశం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో దళిత గిరిజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన ప్రజా సంఘాల నాయకులు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం

- నవంబర్ 9, 10 తేదీల్లో ప్రత్యేక క్యాంపైన్ డేస్ ను సద్వినియోగం చేసుకోవాలలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వారధి న్యూస్, వనపర్తి: 2025 సంవత్సరానికి సంబంధించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా, నవంబర్ 9, 10 తేదీల్లో ప్రత్యేక క్యాంపైన్ డేస్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. ఈ తేదీల్లో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ ప్రకటన ప్రకారం, 1-1-2025 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత తమను ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి ముందుకు రావాలని సూచించారు. బూత్ లెవల్ ఆఫీసర్లు ఈ రెండు రోజులు తమ బూత్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారని తెలిపారు. కొత్తగా ఓటర్లుగా నమోదు కావాలనుకునే వారు బూత్ లెవెల్ అధికారిని సంప్రదించి ఫారం-6 దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అక్టోబర్ 29న విడుదల చేసిన ఓటర్ ముసాయిదాలో మార్పులు, అభ్యంతరాల కోసం ఫారం-7, సవరణలకు ఫారం-8ను నవంబర్ 28వ తేదీ వరకు దాఖలు చేయవచ్చని వివరించారు.



# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వారధి న్యూస్, పెబ్బేరు :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి 56వ పుట్టినరోజు వేడుకలను పెబ్బేరు మండల కేంద్రం స్థానిక సుభాష్ చౌరస్తా లో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాష్ చౌరస్తాలో కేకు కట్ చేసి, టపాకాయలు కాల్చి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. సంధర్బంగా వారు మాట్లాడుతూ పాలమూరు ముద్దు బిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం మన జిల్లా కే గర్వకారణమని అన్నారు. దొరల గడిల పాలనను రూపుమాపడానికి ఎన్ని త్యాగాలు చేశారని ఆయన సేవలు కొనియాడారు. సీఎంగా బాధ్యతలు చేపట్టి ప్రజా పాలలను అందిస్తున్న మహెూన్నత వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన సాగుతుందని అందుకు ప్రజలందరూ కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రామోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, అక్కి శ్రీనివాస్ గౌడ్, రంజిత్, దయాకర్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్, సురేందర్, షకీల్, మోతే రాములు, సదానందారెడ్డి, యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.



# కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోని అందుల పాఠశాలల నందు కేక్ కటింగ్ పండ్ల పంపిణీ కార్యక్రమంలి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమము విద్యార్థుల పాటలు ,చెప్పట్లతో సీఎం రేవంత్ రెడ్డి గారు ఆరోగ్యంగా జీవించాలని ఆయన హయాంలో రాష్ట్రము అభివృద్ధి పదంలో అడుగు పెట్టాలని రాష్ట్రంలో ఈ సందర్భంగా ఆకాంక్షించారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి కిరణ్ , చందు యాదవ్, రియాజ్ఉద్దీన్, వడ్ల రాకేష్, శ్రీనివాస్ గౌడ్, శేకర్ అంధుల పాఠశాల సిబ్బంది రాములు, సాగర్ నాయక్ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సీఎం జన్మదినం సందర్భంగా అన్నదానం

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్

**వారధి న్యూస్, షాద్ నగర్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా షాద్ నగర్ లోని ఎఫ్ ఎన్ సి ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో కేశంపెట్ మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ప్రశంసించారు. సబండ వర్గాలకు న్యాయం చేకూర్చేందుకు ప్రజా పాలనలో తన ప్రత్యేక గుర్తింపు చూపిస్తూ ముందుకు దూసుకుపోతున్నారని ఆయనపై ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, విశాల శ్రవణ్ రెడ్డి, వెంకట్ రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, చెంది తిరుపతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూర్ బస్వం, బాబర్ ఖాన్, రఘు నాయక్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీను నాయక్, బచ్చలి నరేష్, కొప్పునూరి ప్రవణ్, దిలీప్, ముబారక్, పురుషోత్తం రెడ్డి, సీతారాం, తుపాకుల శేఖర్, నవీన్, రమేష్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల మనిషి సిఎం రేవంత్ రెడ్డి

- చిట్యాల గురుకులంలో ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు
- విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట ప్రభుత్వం
- డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచటం హర్షణీయం
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**వారధి న్యూస్, వనపర్తి :** సిఎం రేవంత్ రెడ్డి ప్రజల మనిషి అని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని చిట్యాల బిసి గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కేక్ కట్ చేయించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాచాల యుగంధర్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, రాష్ట్రంలోని హాస్టళ్లు, గురుకులాలు, ఇతర విద్యా సంస్థలలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలను 40 శాతం పెంచడం ఆనందదాయకమని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గురువయ్య గౌడ్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రాజు, బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శివ శంకర్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మృతుంజయ యాగం

- 2 వేల మందికి అన్నదానం
- ముఖ్యమంత్రి బాగుంటే ఆ రాష్ట్రము సుభిక్షంగా ఉంటుంది
- కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్

**వారధి న్యూస్, హైదరాబాద్ :** సికింద్రాబాద్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆధ్వర్యంలో శ్రీమహంకాళి దేవాలయ ప్రాంగణంలో లక్ష్మి గణపతి యాగం, మృత్యుంజయ యాగం నవ చండి యాగం, శత రుద్ర యాగం నిర్వహించరు. ఈ మృత్యుంజయ యాగం అనంతరం 2 వేల మందికి అన్నదానం నిర్వహించారు. అనంతరం శాసనసభ్యులు శ్రీగణేష్ మాట్లాడుతూ ఇంటి పెద్ద ఆరోగ్యంగా ఉంటే కుటుంబం బాగుంటుంది అని రాష్ట్ర ముఖ్యమంత్రి బాగుంటే రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరికలన్నీ సిద్ధించాలని,రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ఇంకా ప్రగతి పథం లో నడవాలని ప్రార్థించమని, భవిష్యత్తులో ప్రతి పుట్టిన రోజున ఘనంగా జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంపన్న ప్రతాప్,ముప్పిడి మధుకర్, సదానంద్, బద్రి యాదవ్, బలవంత్ రెడ్డి, సరిత,సంతోష్ యాదవ్, అశ్రాఫ్ పాల్గొన్నారు

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

● హాజరైన జిల్లా కలెక్టర్

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ కు వేద పండితులు స్వాగతం పలికారు అనంతరం స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో వారి స్వంత నిధులతో అత్యంత అద్భుతంగా పున్నర్ నిర్మించి నేడు నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తాను పాల్గొనడం ఎంతో సంతోషాన్నిచ్చిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన సొంత నిధులు రూ. 3 కోట్లతో పునర్నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టారనీ, గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ విగ్రహ, ద్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమాలను మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారన్నారు. శుక్రవారం ఆలయ గర్భగుడిలో స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వేద పండితులు మంత్రోచ్చారణలతో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా కనుల పండుగగా నిర్వహించారు. అత్యంత వైభవంగా కనుల పండువగా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సోదరుడు కృష్ణారెడ్డి, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లు ఎలాంటి అపోహలు అనుమానాలు పెట్టుకోకూడదు

● మిల్లర్లకు వారి గత సీఎంఆర్ పనితీరును బట్టి పారదర్శకంగా ధాన్యం కేటాయిస్తాం

● పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి డిఎస్ చౌహాన్

**వారధి మెదక్ బ్యూరో :** మిల్లర్లకు వారి గత సి.ఎం.ఆర్. పనితీరును బట్టి పారదర్శకంగా ధాన్యం కేటాయించడం జరుగుతుందని . మిల్లర్లు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోకూడదని పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డి.ఎస్. చౌహాన్ అన్నారు. శుక్రవారం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డి.ఎస్. చౌహాన్ మెదక్ జిల్లా రైస్ మిల్లర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతీ గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడం జరుగుతున్నదని తెలిపారు. రైతుల వద్దకే ప్రభుత్వ యంత్రాంగం వస్తున్నాదని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పండించే బియ్యం కు మంచి పేరుందని, ఆ బియ్యం రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో పండించిన బియ్యం తిరిగి నిత్యావసర సరకుల పంపిణీ ద్వారా రాష్ట్రంలోని నిరుపేద ప్రజలకు పంపిణీ జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తితో పాటు క్వాలిటీ ను కూడా పెంచడం జరిగిందని తెలిపారు. మిల్లర్లకు వారి గత సి.ఎం.ఆర్. పనితీరును బట్టి పారదర్శకంగా ధాన్యం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. మిల్లర్లు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోకూడదని తెలిపారు. మిల్లర్ల సహకారంతో ధాన్యం సేకరైంచడం మిల్లింగ్ చేయడం జరుగుతున్నదని తెలిపారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలను తీసుకువచ్చి కాంట అయిన మూడు, నాలుగు రోజుల్లోనే చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. నాణ్యమైన ధాన్యం ప్రతీ బస్తాలో 40.650 కిలోలుగా తూకం



వేయడం జరుగుతుందని, చెప్పారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని, అదేవిధంగా ధాన్యాన్ని శుభ్రపరచి తేవాలని అన్నారు. పంట పూర్తిగా పండి కోతకు ఆస్కారం ఉన్నపుడే కోయాలని తెలిపారు. పచ్చిగా ఉ న్నపుడు కోయడం మంచిది కాదని అన్నారు. ఆరబెట్టి తీసుకవచ్చిన ధాన్యాన్ని మంచి మద్దతు ధర కల్పించడం జరుగుతుందని, ఎలాంటి కోతలు చేయబడవని తెలిపారు. పచ్చిపంట కోయడం నేరమని ఆయన అభిప్రాయపడ్డారు. అధికారులు నీతి నిజాయితీగా పనిచేయడం ద్వారా మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గ్రహించాలి తెలిపారు. రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ,జిల్లాలో 490 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సన్నరకం వడ్లు కొనుగోలుకు అవసరమైన చోట ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 6,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు..కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేసేందుకు సంబంధిత వారికి తెలియపరుస్తామని అన్నారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే తెలుపుటకు టోల్ ఫ్రీ ఏర్పాటుచేయడం జరిగిందని, టోల్ ఫ్రీ లో వచ్చిన సమస్యలకు ఎప్పటికప్పుడు సమాధానాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ చంద్రపాల్, రా రైస్ ప్రెసిడెంట్ వీరేశం, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన రైస్ మిల్లర్స్, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, ఎల్ డి ఎం, తాసిల్దార్ రజని, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు




## ప్రధానోపాధ్యాయులు దిక్సూచిలా వ్యవహరించాలి

**వారధి న్యూస్ :** వనపర్తి: ఉన్నత పాఠశాలలో పనిచేసే ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు దిక్సూచిలా వ్యవహరించాలని జిల్లా విద్యా శాఖాధికారి డా. ఎం గోవిందరాజు సూచించారు. శుక్రవారం వనపర్తిలో తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ, జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా ప్రతి పాఠశాలలో నిరంతర సమగ్ర మూల్యాంకన పద్ధతిలో పాఠ్యబోధన జరిగేలా చూడాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షలపై భయం లేకుండా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా ప్రేరేపించాల్సిన బాధ్యత హెడ్మాస్టర్లపై ఉందని అన్నారు. గుణాత్మక విద్య అందించడంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు. డిగ్రీ కళాశాల విశ్రాంత ఉపన్యాసకులు సి. రమేష్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ మరియు సీసీఐ విధానంపై వివరించారు. రాష్ట్రంలో నూతనంగా ప్రధానోపాధ్యాయులుగా నియమితులైన వారికి ఈ శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందనీయమని, కేవలం వనపర్తిలో మాత్రమే దీన్ని ఏర్పాటు చేయడం ప్రేరణాత్మకమని అభిప్రాయపడ్డారు. పదవ తరగతి విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక (ఆక్షన్ ప్లాన్)ను సమర్థవంతంగా అమలు చేయాలని హెడ్మాస్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు మద్దిలేటి, శ్రీనివాస్ గౌడ్, జిల్లా గజిటెడ్ హెచ్ ఎం సంఘం అధ్యక్షుడు ఏస్. చంద్ర శేఖర్, కోశాధికారి శంకరయ్య, రాష్ట్ర నాయకులు గణేష్ కుమార్, మంజులత, కె జి బి వి మరియు మోడల్ స్కూల్ హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

## భీమా డి -24 కాలువకు నీళ్లు రాక పంటలు ఎండే పరిస్థితి: సిపిఐ

**వారధి న్యూస్, పానుగల్ :** పానగల్ మండలం కేతేపల్లి లో భీమా డి- 24 కాల్వకు నీళ్లు రాక వరి పంటలు చేతికొచ్చే దశలో ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని భీమా అధికారులు వెంటనే నీటిని వదలాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. కళావతమ్మ, కే శ్రీరామ్ ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం నుంచి నీళ్లు రావటం లేదన్నారు. ఆరు రోజులు నీళ్లు లేకపోతే పంటలు ఎలా బతుకుతాయని ప్రశ్నించారు. ప్రస్తుతం వరిచేలు కొనవడ్లు పట్టాయని నీళ్లు లేకపోతే వందలాది ఎకరాల్లో పైర్లు ఎండిపోయి తాలు మాత్రమే చేతికి వచ్చే దుస్థితి ఉందన్నారు. భీమా అధికారులు స్పందించి వెంటనే నీటిని వదులుకుంటే రైతులను సమీకరించి కేతేపల్లి లో రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు.

## నవంబర్ 8ని 'తెలంగాణ ప్రవాసి దివస్'గా ప్రకటించాలి

**వారధి న్యూస్ - జగిత్యాల ప్రతినిధి :** గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమంలో భాగంగా 'ప్రవాసీ ప్రజావాణి' అనే గొప్ప కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం టీపీసీసీ ఎన్నారై సెల్ నాయకులు మంద భీంరెడ్డి, బొజ్జ అమరేందర్ రెడ్డి కృతజ్ఞతాపూర్వకంగా ప్రజాభవన్ ను సందర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం నవంబర్ 8ని 'తెలంగాణ ప్రవాసీ దివస్' గా ప్రకటించాలని వారు కోరారు. 15 లక్షల గల్ఫ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యుల పక్షాన... గల్ఫ్ ఆత్మ బంధువు రేవంత్ రెడ్డికి వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రవాసుల కోసం హైదరాబాద్ బేగంపేట మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న 'ప్రవాసీ ప్రజావాణి' విజ్ఞపుల కేంద్రానికి మంచి స్పందన ఉన్నది. సెప్టెంబర్ 26 న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి ప్రారంభించిన ప్రవాసీ ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రవాస భారతీయుల కుటుంబ సభ్యులు రకరకాల సమస్యలను విన్నవించుకుంటున్నారు.



### 'ప్రవాసీ ప్రజావాణి' ఫిర్యాదులు

నిజామాబాద్ జిల్లా సిర్నాపల్లి కి చెందిన వొంటరి నర్సారెడ్డి 2020 లో సౌదీ అరేబియా రియాద్ అల్ జోఫ్ లో జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. ఉద్యోగ అనంతర ప్రయోజనాలు, ప్రమాద పరిహారం ఇప్పించాలి.

- లక్షా 20 వేల రూపాయలు చెల్లించి దుబాయికి విజిట్ వీసాపై వెళ్లి ఉద్యోగం లభించక వాపస్ వచ్చిన ఒక హైదరాబాద్ యువకుడు ఏజెంట్ నుంచి డబ్బులు వాపస్ ఇప్పించాలి.
- మృతి చెందిన తన సోదరుడి అంత్యక్రియలకు కెనడా నుంచి ఇండియాకు వచ్చిన తాను ఇక్కడే చిక్కుకుపోయానని జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన ప్రదీప్ సాదుల వినతిపత్రంలో తెలిపారు. వర్క్ పర్మిట్ పొందే విషయంలో సాయం చేయాలని, కెనడాలో ఉన్న తన భార్య వద్దకు తనను చేర్చాలని కోరారు.
- సైబర్ ముఠా చేతిలో బందీగా మయన్మార్ లో చిక్కుకున్న హైదరాబాద్ చార్మినార్ ప్రాంతవాసి ముస్తఫా ఉల్లా ఖాన్ ను రక్షించాలని అతని తండ్రి కోరాడు. గతంలో తాను ఇచ్చిన ఫిర్యాదు ప్రగతిని తెలుసుకోవడానికి అతని తండ్రి వచ్చాడు.
- ఫిబ్రవరిలో బహరేన్ లో మృతి చెందిన సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ వాసి నిమ్మల రాజు భార్య గతంలో తాను రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా కోసం ఇచ్చిన దరఖాస్తు స్థితిని తెలుసుకోవడానికి వచ్చారు.
- పెళ్లి చేసుకొని భార్యను ఇక్కడే వదిలేసి జిద్దా, సౌదీ అరేబియాకు వెళ్లిపోయిన హైదరాబాద్ వాసి ఈశానుల్లా ఖాన్ పై గతంలో చేసిన ఫిర్యాదు ప్రగతిని తెలుసుకోవడానికి అతని భార్య వచ్చారు.



## ప్రసన్నాంజనేయ శివ పంచాయతన విగ్రహ

● ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి

**వారధి మెదక్ బ్యూరో :** ప్రసన్నాంజనేయ శివ పంచాయతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం నాడు హవెలిఘనపూర్ మండలం రాజ్ పేట్ గ్రామం లో శ్రీ సహకార ప్రసన్నాంజనేయ శివ పంచాయతన విగ్రహ ప్రతిష్టాపనమహోత్సవం కన్నుల పండువగా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి అనుగ్రహంతో గ్రామం పచ్చగా ఉండాలని ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని , మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ సరిత సాయ గౌడ్,యామి రెడ్డి, లింగం, లక్ష్మీనారాయణ, సాయిలు, కిషన్, చెన్నా గౌడ్, మాజీ ఎంపీటీసీ సిద్ద రెడ్డి, దుర్గా రావు, నాయకులు గోపాల్ రావు, బాబా గౌడ్, సాప. సాయిలు, రాంచంద్రరెడ్డి, సంతోష్ గౌడ్, అశోక్, మల్లేశం, భూమయ్య, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## 25 కోట్ల వ్యయంతో క్రీడా మైదానాలు, మౌలిక సదుపాయాల కల్పన

● స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి

**వారధి న్యూస్, వనపర్తి :** వనపర్తి జిల్లాలో దాదాపు రూ. 25 కోట్లతో క్రీడా మైదానాలు, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే. శివసేన రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం, మర్రికుంట మెడికల్ కళాశాల వద్ద హాకీ స్టేడియం ఏర్పాటుకు స్థలాలను పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. పట్టణం మధ్యలో ఖాళీ స్థలంలో స్విమ్మింగ్ పూల్ తో పాటు కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని డిప్యూటీ డైరెక్టర్ రవీందర్‌ను ఆదేశించారు. అవసరమైతే సమీకృత ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కూడా పరిశీలన చేయాలని సూచించారు.



మర్రికుంట మెడికల్ కళాశాల వద్ద హాకీ స్టేడియం నిర్మాణానికి 12.5 ఎకరాల స్థలంలో ఖేలో ఇండియా పథకంలో భాగంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. హాకీ స్టేడియంలో సింతటిక్ టర్ఫ్ ఏర్పాటుకు రూ. 6 కోట్ల నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. పెద్దగుడెం గ్రామ పరిధిలో 5 ఎకరాల స్థలంలో క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన చైర్మన్, కలెక్టర్ మిని స్టేడియం ఏర్పాటుకు మంచి అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. అక్కడి స్థలం కొలతలు చేసి నివేదిక ఇవ్వాలని పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరు మల్లయ్యను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలోని క్రీడా మైదానాలు రానున్న కాలంలో దేశీయ, అంతర్జాతీయ క్రీడలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని, జిల్లా క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో ఈ ప్రాజెక్టులు కీలకంగా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్, టెక్నికల్ డైరెక్టర్ చంద్రా రెడ్డి, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా వెలిజర్ల- షాద్‌నగర్ ప్రధాన రహదారి

**వారధి న్యూస్, షాద్ నగర్ :** షాద్ నగర్ - వెలి జర్ల ప్రధాన రహదారి ప్రమాదాలకు కేంద్రబిందువుగా మారుతుందని వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారికి ఇరువైపులా మూడు ఫీట్ల మేర పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ళ చెట్లు వాహనాల రాకపోకకు పెద్ద అడ్డంకిగా మారుతున్నాయని వాపోతున్నారు. ముఖ్యంగా పెద్ద వాహనాలు రోడ్డు దాటే క్రమంలో ఇతర వాహనాలకు దారి లేకపోవడం, చెట్ల కొమ్మలు తగలడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో కూడా ఈ రహదారిలో ద్విచక్ర వాహనదారుడు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన ఘటనలు జరిగాయి. ఈ సమస్యపై వాహనదారులు, గ్రామస్థులు



సంబంధిత అధికారులకు పలు సార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, రహదారికి ఇరువైపులా చెట్ల కొమ్మలను తొలగించి, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



## చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో వీల్ చైర్ పంపిణీ

**వారధి న్యూస్, ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా (నూగూరు) వెంకటాపురం మండలంలోని అబ్బాయిగూడెం గ్రామానికి చెందిన బొల్లె శ్రీలత కుమార్తె లాస్య 10 సంవత్సరాలు చిన్నతనం నుండి అంగవైకల్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న చేయూత ఫౌండేషన్ పంజా శశి కుమార్ దృష్టికి తీసుకురాగా వారి బంధువులు కల్లేపల్లి సందీప్ సుమలత సహకారంతో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెంకటాపురం మండలం మాజీ జడ్పిటిసి పాయం రమణ చేతుల మీదుగా వీల్ చైర్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ సాయి తేజ పంజా శశి కుమార్ సాయి మెస్ ప్రోప్రైటర్ రంజిత్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు పౌరుల ఆయుధం

**అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**

**వారధి న్యూస్, వనపర్తి:** ఓటు హక్కు అనేది ప్రజల అస్త్రమని, ప్రతి పౌరుడు దానిని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ అన్నారు. 2025 ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా, ఎన్నికల సంఘం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, శుక్రవారం ఐడీఓసీ (సమీకృత కలెక్టర్ కార్యాలయ సముదాయం) ఆవరణలో స్వీప్ నోడల్ అధికారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ (రంగోలి) నిర్వహించారు. జిల్లాలోని పలు మండలాల మహిళా సంఘాల సభ్యులు ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతను, ఆవశ్యకతను చాటి చెప్పే విధంగా రంగు రంగుల ముగ్గులు వేశారు. ఈ ముగ్గులను సందర్శించిన అదనపు కలెక్టర్, ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల కోరికలు ప్రతిబింబించడానికి ఓటు ఒక శక్తివంతమైన ఆయుధమని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు వేయాలని సూచించారు. స్వీప్ యాక్టివిటీల ద్వారా ప్రజల్లో ఓటు ప్రాముఖ్యతను అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.
ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలను అదనపు కలెక్టర్ సహా అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, జడ్పీ డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్ పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశం లో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** జడ్చర్ల నియోజకవర్గం నవపేట్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షులు మండే శ్రీనివాస్ నూతన గృహప్రవేశం లో మాజీ మంత్రి డాక్టర్ శ్రీ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మండే శ్రీనివాస్ కు తన అభినందనలు తెలియజేశారు నూతన గృహ ప్రవేశంలో పాల్గొనడానికి వచ్చిన మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సి లక్ష్మారెడ్డి. మాజీ ఎంపీ మన్ని శ్రీనివాసరెడ్డి మరియు నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షులు బంగారి వెంకటేష్. నుప్ప ప్రకాష్. వల్లూరి విరేష్. పట్నం బంగారు. నియోజక వర్గం యూత్ వింగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కెనరా బ్యాంక్ బ్రాంచ్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి




**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన కెనరా బ్యాంక్, మక్తల్ బ్రాంచ్‌ను ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెనరా బ్యాంక్ రైతులకు ఉపయోగకరమైన ఎన్నో రకాల సేవలను అందిస్తోందని అన్నారు. రైతులు ఈ సేవలను తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. అందులో భాగంగానే కొత్త గార్లపల్లి గ్రామానికి దాదాపు లక్ష రూపాయల నిధులతో త్రాగునీటి కొరకు ట్యాంక్ ను కట్టించి కుళాయిలను ఏర్పాటు చేస్తున్నందుకు సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ మరియు ముఖ్యనాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేకు సమస్యలే గుది బండ..

- పట్టణాలు. పల్లెల్లో పెరుగుతున్న నివాసాల సంఖ్య
- ఇంటింటా స్టిక్కర్ల అంటివేత ప్రక్రియ పూర్తి.
- మెదక్ జిల్లాలో 2. లక్షల13.950 నివాసాల గుర్తింపు..
- జిల్లాలకు చేరిన తుది సర్వే ఫారాలు...
- నేటి నుండి సమగ్ర సర్వేకు శ్రీకారం.




**వారధి న్యూస్, మెదక్ బ్యూరో:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబాల సర్వే ప్రక్రియకు సమస్యలు ఎదురవుతున్నాయి ముందస్తుగా గుర్తించిన నివాసాల గుర్తింపునకు అదనంగా కొత్త నివాసాలు బయటపడుతుండడంతో నెల రోజుల్లోగా పూర్తి చేయాలనుకున్న సమగ్ర సర్వే మరింత జప్రియ అవకాశం ఏర్పడింది. అక్కడక్కడ సాంకేతిక సమస్యలు కూడా లీటర్లకు ప్రతి బంధకంగా మారాయి ఇంటింటా సర్వే ప్రక్రియలో భాగంగా నివాసాల గుర్తింపు కోసం స్టిక్కరింగ్ ప్రక్రియ బుధవారమే పూర్తి చేయాలని ఎన్యుమరేటర్లను ఆదేశించిన పూర్తి స్థాయిలో ఎన్నుమరేషన్ బ్లాక్ ల పరిధిలో కసరత్తు పూర్తి కాకపోవడంతో గురు. శుక్రవారంలో పూర్తి చేయనున్నారు ఇప్పటికే ప్రభుత్వం విడుదల చేసిన 75 ప్రశ్నలతో కూడిన ఫార్మాట్లో కొన్ని మార్పులు చేర్పులు చేయాలని భావించిన ప్రభుత్వం తూది కసరత్తు అనంతరం జిల్లాలకు గురువారము చేరుకున్నాయి దీంతో ఇంటింటికి సర్వే స్టిక్కర్లను అతికించిన అనంతరం ఈనెల తొమ్మిది నుండి సమగ్ర సర్వేను చేపట్టనున్నారు అదేవిధంగా పట్టణాలు. గ్రామాల్లో కుటుంబాల సర్వే ఇంకా పూర్తి కాలేదు. కుటుంబాలను గుర్తించి తిక్కర్లు అర్పించేందుకు ఎన్యుమరేటర్లకు 6. 7.8. తేదీల్లో మూడు రోజులపాటు గడువు విధించారు ఎక్కడైనా కుటుంబాలు. నివాస గృహాలు తప్పిపోయి ఉంటే మ-రోసారి పరిశీలించి వాటిని గుర్తించడమే కాకుండా కొత్తగా స్టిక్కర్లు అతికించాలని సూచిస్తున్నారు. సర్వేలో ఒక్క కుటుంబం కూడా తప్పిపోకుండా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అయ్యే విధంగా అధికారులు. సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించాలని కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు నివాసాల గుర్తింపు రూట్ మ్యాపింగ్ సవ్యంగా లేకపోవడంతో దీంతో అధికారుల్లో సంబంధిత సిబ్బంది అప్రమత్తమై సర్వే ప్రక్రియను వేగవంతం చేశారు.

### మెదక్ జిల్లాలో1. లక్ష 43 వేల .80 నివాస గృహాలకు గుర్తింపు పూర్తి

మెదక్ జిల్లాలో ప్రాథమిక సర్వే ప్రకారం 21 మండలాలకు గాను గ్రామీణ ప్రాంతాల్లో 1, లక్ష 23 వేల326 ఇండ్ల జాబితా నమోదు చేయగా పట్టణ ప్రాంతంలో- 19754 మొత్తం జిల్లాలో 1 లక్ష . 43 వేల 80 నివాసాలు పూర్తయినట్లు అధికారులు గుర్తించి1724 మంది ఎన్యుమరేటర్లను బ్లాకులుగా విభజించి సమగ్ర సర్వే ఎన్యుమరేషన్ బాధ్యతలు అప్పగించారు అయితే శుక్రవారం వరకు 1 లక్ష 43 వేల 80 ఇండ్లను గుర్తించి సర్వే కోసం స్టిక్కర్లను కూడా అతికించారు. శుక్రవారం నాడు కూడా స్టిక్కర్లు అతికించే ప్రక్రియ చేపట్టారు అయితే మారుమూల గ్రామాల్లో పలు పంచాయతీల్లో అధికారుల జాబితాలో లేని కొత్త నివాసాలు కూడా బయటపడుతుండడంతో సర్వే ప్రక్రియ మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



### ఎన్యుమరేటర్ రోజువారిగా సమాచారం సేకరించి ఇవ్వాలి

మెదక్ జిల్లాలో ఈనెల 9 నుంచి చేపట్టే సమగ్ర సర్వే కోసం 186 మంది సూపర్వైజర్లు మరి 724 మంది ఏన్యుమరేటర్లను ఇదివరకే నియమించి శిక్షణ కూడా ఇచ్చాం మెదక్ జిల్లాలో 1571 బ్లాకులుగా కుదించినందున ఇంటింటికి వెళ్లి పక్కాగా వివరాలు సేకరించి సమాచారాన్ని రోజువారీగా ఆన్లైన్లో నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. నేటితో స్టిక్కరింగ్ ప్రక్రియ పూర్తి చేస్తాం ఆన్ లైన్ నమోదు ప్రక్రియపై పై ఆపరేటర్లు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే తుది ప్రొఫార్మాలు జిల్లాకు చేరుకున్నాయి. నేటి నుండి పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరూ సహకరించాలి.

**- డిపిఓ యాదయ్య**

## రేపు కురుమూర్తి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

- దేవరకద్ర అభివృద్ధి పనులపై భారీ బహిరంగ సభ
- అధిక సంఖ్యలో భక్తులు కార్యకర్తలు పాల్గొనాలని విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** మహబూబ్నగర్ జిల్లా అడ్డాకుల మండల కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అలాగే బలీదు పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరినొకరు స్వీట్స్ తినిపించుకున్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అంచలంచల ఎదిగి ఈ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో న్కి తీసుకొచ్చారు ..మహబూబ్నగర్ జిల్లా వాసి అయినందున ఉమ్మడి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని 6 గ్యారంటీ అమలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజా ప్రభుత్వం అని నిరూపించారు.. పేద ప్రజలకు ఎస్సీ ఎస్టీ బీసీ కులాలకు న్యాయం జరగాలని కుటుంబ సమగ్ర సర్వే ను చేపట్టారు. ఈ సర్వే ఆధారంగానే ప్రభుత్వం పథకాలు ప్రజలకు చేరుతాయి. ఈ కుటుంబ సమగ్ర సర్వే కు సహకరించాలని కోరారు. అదేవిధంగా దేవరకద్ర నియోజకవర్గం లో పేరుగాంచిన కురుమూర్తి జాతర బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ చరిత్రలోనే తొలి ముఖ్యమంత్రి కురుమూర్తి జాతర బ్రహ్మోత్సవాలకు వస్తున్న సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి పనుల పై వారి బహిరంగ సభ నిర్వహిస్తారు.. కార్యక్రమంలో అడ్డాకుల కాంగ్రెస్ నాయకులు ఆజం నిరంజన్ గోరి నవీన్ చారి రమేష్ శ్రీనివాసులు బలిజపల్లి మాజీ ఎంపీటీ వెంకట రామిరెడ్డి, దేవరాజ్, ప్రవీణ్, రసూల్, ఆంజనేయులు, సింధు శ్రీనివాస్, వై ఆంజనేయులు, బోయ సహదేవ్, మహమ్మద్ అలీ,, బహుదూర్ పాష కృష్ణయ్య,, చంద్రయ తదితరులు పాల్గొన్నారు,



## గర్భిణీ స్త్రీకి రక్తదానం

**వారధి న్యూస్, వనపర్తి:** అరుదుగా దొరికే - నెగిటివ్ రక్తాన్ని డొనేట్ చేసి గర్భిణీ శారద ప్రాణాలను రక్షించిన శ్రీకాంత్, యువశక్తి ఫౌండేషన్ ఆద్వర్యంలో మరోసారి సేవా మూర్తిగా నిలిచారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శారద అనే డెలివరీ స్త్రీకి రక్తహీనత కారణంగా డాక్టర్లు - నెగిటివ్ రక్తం అవసరం ఉందని, లేకపోతే ఆమెను హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌కు తరలించాల్సి ఉంటుందని చెప్పారు. పాలమూరు జిల్లాలో రక్తం దొరకకపోవడంతో శారద కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ కాగితాల మధును ఆశ్రయించగా, వెంటనే స్పందించిన ఫౌండేషన్ వనపర్తి ప్రాంతానికి చెందిన శ్రీకాంత్ ద్వారా న్యూ లైఫ్ బ్లడ్ సెంటర్‌లో రక్తదానాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ, డెలివరీ, తలసేమియా, డయాలసిస్, క్యాన్సర్, ఆపరేషన్ల వంటి అత్యవసర సందర్భాల్లో పాలమూరు జిల్లాలో రక్తం అందుబాటులో లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, యువకులు తమ రక్త గ్రూపు తెలుసుకొని, అవసరమైతే రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గోబుర్ నవీన్, యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వగ్గం ప్రేమ్ కుమార్, శ్రీకాంత్, యశ్విన్, నరేష్ పాల్గొన్నారు.

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక




## బడుగుల ఆశా దీపం

భారత దేశవ్యాప్తంగా బలహీన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం చేసిన లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆక్ట్ 1987 తీసుకురావడం జరిగింది. ఈ చట్టం 09 నవంబర్ 1995 నుంచి అమలులోకి రావడంతో ఆ రోజు ప్రత్యేకతను గుర్తించిన ప్రభుత్వం ప్రతి ఏట 09 నవంబర్‌న "జాతీయ న్యాయ సేవల దినం లేదా నేషనల్ లీగల్ సర్వీసెస్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. ఈ చట్టం ద్వారా జాతీయ స్థాయిలో "నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ లేదా జాతీయ న్యాయ సేవల అథారిటీ, రాష్ట్ర స్థాయిలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నాయకత్వంలో "రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ(స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ)", జిల్లా స్థాయిలో "జిల్లా న్యాయ సేవల అథారిటీ(డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ)" ఆయా ప్రాంతాల బడుగు బలహీన వర్గాలకు ఉచితంగా న్యాయ సేవలు అందిస్తూనే అవగాహన కార్యక్రమాలను నిర్వహించుట జరుగుతున్నది. న్యాయ దేవత, చట్టం ముందు అందరూ సమానమే. ఉన్న వారికి ఒక న్యాయం, లేని వారికి మరో న్యాయం అందుకున్న అకాలమిది. చేసే వారికి తగు శిక్షలు తక్షణమే పడాలి. న్యాయం కావాలని కోర్టులో కేసులు పట్టడం చాలా ఖర్చుతో కూడుకున్న అంశం అని మనందరికీ తెలుసు. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కలేదని నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా న్యాయం అందించడం, న్యాయ సంబంధ అవగాహనలు నిర్వహించడం, మైనారిటీ/ఎస్‌సి/ఎస్టీ/మహిళలు/పిల్లలు/మానవ అక్రమ రవాణా విషవలలో చిక్కిన వారికి ఉచితంగా న్యాయ సేవలు లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా అందించడం జరుగుతోంది. న్యాయ హక్కుల పట్ల సరైన అవగాహన లేని సమాజంలో మనం ఉన్నాం. పేదలకు సహితం న్యాయమైన హక్కులు అనుభవించే అవకాశం ఇవ్వడమే న్యాయ సేవల అథారిటీ లక్ష్యంగా తీసుకోబడిరది. క్షేత్ర స్థాయిలో లోక్ అదాలత్‌లను నిర్వహిస్తూ, సమస్యలకు పరిష్కారాలు అక్కడికక్కడే అందించే ప్రయత్నాలు ఈ అథారిటీల ద్వారా జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా సుప్రీమ్ కోర్టు స్థాయిలో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైకోర్టుల పరిధిలో 39 హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 37 స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 673 డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 2465 తాలూకా స్థాయి లీగల్ సర్వీసెస్ అథారిటీలు ఉచిత న్యాయ సేవలను బలహీన వర్గాలకు అందిస్తున్నాయి. లీగల్ సర్వీసెస్ అథారిటీల ద్వారా ఉచిత న్యాయ సేవలు, లీగల్ రైట్స్ పట్ల అవగాహనలు, న్యాయన్ని వేగంగా అందించడం, పేదలకు న్యాయ సేవలు అందుబాటులోకి రావడం, కోర్టు మెట్లు ఎక్కకుండానే న్యాయం పొందగలగడం, లోక్ అదాలత్‌లను నిర్వహించి సత్వరమే కేసులను పరిష్కరించడం లాంటి మహత్తర కార్యాలను న్యాయ సేవల అథారిటీలు నిర్వహిస్తున్నాయి. అందరికీ సరైన న్యాయం సమానంగా అందాలి. ఆర్థికంగా చితికిన బడుగుల చెంతకు న్యాయ సేవలు ఉచితంగా అందించబడాలి. చట్టం ముందు తరతమ భేదాలు ఉండకూడదు. కోర్టుల్లోకి చేరి దశాబ్దాలుగా కోర్టుల్లో కేసులు పొడిగించబడి కుటుంబాలు చితికి పోకూడదు. న్యాయం అందడానికి సమయం పట్టకూడదు. ఆలస్యంగా న్యాయం అందినా అది అన్యాయమే అవుతుందని గమనించి ఉచిత న్యాయ సేవలు అందిస్తున్న లీగల్ సర్వీసెస్ అథారిటీలను ఆశ్రయించి సత్వర న్యాయం పొందాలని ఆశిద్దాం, కోర్టు మెట్లెక్కని రోజులు రావాలని కోరుకుందాం.

## ప్రమాణాల పాటింపుపై దృషి అనివార్యమే

వస్తువులన్నింటికీ నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు ఉన్నా, సర్వం నాసిరకం అవుతున్న నేటి పరిస్థితులలో ప్రభుత్వాలు ప్రతి వస్తువు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రపంచ లేదా అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 9న నిర్వహించ బడుతుంది. నవంబర్ 9, 1989 న ప్రపంచంలో మొదటి సారిగా ఈ దినం జరుపుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు తమతమ దేశాలలో ప్రమాణాలను నిర్ణయించిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపు కుంటారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఏఎస్ఎంఈ), ఇంటర్నేషనల్ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్ (ఐఈసీ), ఇంటర్నేషనల్ ఆర్గన్కైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్ఓ), ఇంటర్నేషనల్ టెలి కమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయు), ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐఈఈఈ), ఇంటర్నెట్ ఇంజనీరింగ్ టాస్క్ ఫోర్స్ (ఐఈటీఎఫ్) వంటి ప్రమాణాల అభివృద్ధి సంస్థలలో వినియోగ దారులు, నియంత్రకాలు, పరిశ్రమలలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు నాణ్యతా ప్రామాణీకరణ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం ఈ దిన ఉద్దేశ్యం. వేలాది మంది నిపుణుల కృషిని గుర్తు చేస్తూ జరుపు కుంటారు. 1946, అక్టోబరు 14న లండన్‌లో జరిగిన సమావేశంలో 25 దేశాల ప్రతినిధులు పాల్గొని వినియోగ దారులకు ప్రామాణికమైన, నాణ్యమైన వస్తు ఉత్పత్తులను అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణిక సంస్థను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. ఒక సంవత్సరం తరువాత అంతర్జాతీయ ప్రమాణిక సంస్థ ఏర్పాటైంది. ప్రస్తుతం ఈ సంస్థలో 125 సభ్యదేశాలు ఉన్నాయి. ప్రామాణీకరణ యొక్క ప్రాముఖ్యత గురించి పరిశ్రమలు, వినియోగ దారులలో అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలోని జాతీయ సంస్థలు వేరువేరు రోజుల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. 2014లో యున్కెటెడ్ స్టేట్స్ 2014, అక్టోబరు 23న ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహించింది. కెనడా దేశపు జాతీయ అక్రెడిటేషన్ బాడీ అయిన స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా (ఎస్.సి.సి) అంతర్జాతీయ సంస్థలతో కలిసి ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 2012లో స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అక్టోబరు 12 శుక్రవారం రోజున ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంది. 1947లో భారతదేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ చట్టాన్ని ఆమోదించి బ్యూరోను ఒక శాసన బద్దమైనా సంస్థగా మార్చారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

1987లో ఇండియన్ లీగల్ అథారిటీస్ యాక్ట్ అమలులోకి వచ్చిన రోజు జ్ఞాపకార్థం, ప్రతి సంవత్సరం నవంబర్ 9వ తేదీన భారతదేశం అంతటా జాతీయ న్యాయ సేవల దినోత్సవం జరుపుకుంటారు. 1995లో భారతదేశంలో తొలిసారిగా జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకున్నారు. భారత సర్వోన్నత న్యాయస్థానం ఈ వేడుక దినోత్సవాన్ని ప్రారంభించింది. సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు చేయబడిరది. చట్టపరమైన అవగాహనను వ్యాప్తి చేయడం, నేర బాధితులకు పరిహారం అందించడం, లోక్ అదాలత్‌లను నిర్వహించడం దీని ఇతర లక్ష్యాలు. ఇది ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం విధానాల ద్వారా వివాదాల పరిష్కారాన్ని ప్రోత్సహించడంపై కూడా దృష్టి సారిస్తుంది.సమాజంలో ప్రతి వ్యక్తి వినియోగదారుడే. ప్రతిరోజు ఎన్నో వస్తువులు కొంటాం, సేవలు పొందుతుంటాం. మనం పొందేవన్ని మేలుచేసేవిగా వుండాలి. మేలుచేసేవి పొందడం ప్రతి ఒక్కరి హక్కు. అందుకు గాను ప్రభుత్వం వినియోగదారులకు రక్షణను కల్పిస్తుంది. వినియోగదారుల వివాదాల పరిష్కార కేంద్రాలు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వినియోగదారుల రక్షణ మండళ్ళు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి సలహా సంఘాలు. వినియోగదారుల సంరక్షణ కేంద్రాలు తదితర వేదికలు వినియోగ దారునికి విన్నవించు కోవడానికి అందుబాటులో ఉన్నాయి. వినియోగ దారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాద కారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు... అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు...అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగ దారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ జేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు...వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసు కోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు...వినియోగ దారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగ దారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు... వినియోగ దారులు మోసానికి గురయినప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగ దారుల విద్య హక్కు... వినియోగ దారులు



నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించు కోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ దారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోసపోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈ-కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీని వల్ల చోటుచేసు కుంటున్నాయి. వినియోగ దారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగి పోతున్నది. దీంతో వినియోగ దారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడిరది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించి నప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచం లోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరు-స్తున్నారు. వినియోగ దారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావు లేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరు వేరు స్థాయిలలో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్ గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ- జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి. జాతీయ స్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం.. అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25 వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30 రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తో పాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగ దారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేండ్లకు బదులు నాలుగేండ్లకు కుదించారు. గరిష్ఠ వయస్సు 65 ఏండ్లుగా నిర్ణయించారు.రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వ విద్యాలయాల్లో పాఠ్య పుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగ దారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియ జేయాలి.

## కృత్రిమ జన్యువు సృష్టి కర్త ఖొరానా

పంజాబ్ (ఇప్పుడు పాకిస్తాన్) లో ఓ గ్రామంలోని ఏకైక అక్షరాస్యత కుటుంబంలో జన్మించి, చదవడం, వ్రాయడం తన తండ్రి ద్వారా నేర్చుకుని, నోబెల్ బహుమతి గ్రహీతగా... కృత్రిమ జన్యువును నిర్మించిన మొదటి వ్యక్తిగా ఎదిగాడు హరగోవింద్ ఖొరానా. హరగోవింద్ ఖొరానా (9 జనవరి 1922- 9 నవంబర్ 2011) భారతీయ సంతతికి చెందిన, నోబెల్ బహుమతి పొందిన ప్రఖ్యాత జీవ శాస్త్రజ్ఞుడు. 1922 జనవరి 9న అవిభక్త భారత దేశములోని పంజాబ్ రాష్ట్రము నకు చెందిన రాయపూరు అనే గ్రామములో జన్మించాడు (ప్రస్తుతం పాకిస్తాన్లో ఉన్నది). తండ్రి పన్నులు వసూలు చేసే గ్రామ పట్వారి. అయిదుగురి సంతానములో చివరి వాడు. తొలుత తండ్రి శిక్షణలోను, తదుపరి ముల్తాన్ లో చిన్నతనం నుండే సైన్స్ పట్ల ఆకర్షితుడైన హర్ గోవింద్ చెట్టు కింద గుమిగూడిన ముల్తాన్ లోని దయానంద్ ఆర్య విద్యా ఉన్నత పాఠశాల నుండి తన పాఠశాల విద్యను పూర్తి చేశాడు. పంజాబ్ విశ్వ విద్యాలయము, లాహెూర్ (ప్రస్తుతం పాకిస్తాన్) 1943 లో బీ.ఎస్సీ 1945లో ఎం.ఎస్సీ పట్టాలు పొందాడు. లివర్ పూల్ విశ్వ విద్యాలయములో 1945 నుండి 1948 వరకు శాస్త్ర పరిశోధనలు చేసి పీ.హెచ్.డీ పట్టా పొందాడు. సేంద్రీయ కెమిస్ట్రీలో డాక్టరేట్ పొందిన తరువాత, ప్రొఫెసర్ వ్లాదిమిర్ ప్రిలాగ్‌తో కలిసి తదుపరి రెండు సంవత్సరములు పని చేయడానికి జూరిచ్ వెళ్లాడు. వ్లాదిమిర్ ఒక గురువుగా వ్యవహ రించాడు, అలా సైన్స్ పట్ల తనకున్న ప్రేమను హరగోవింద్ ఖొరానా మరింత పెంచుకున్నాడు. 1951-52లో విశ్వవిఖ్యాత కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయములో మాంస కృత్తులు, న్యూక్లిక్ ఆమ్లములకు సంధించిన పరిశోధన మొదలు పెట్టాడు. 1952లో కెనడా లోని బ్రిటిష్ కొలంబియా (వ్యంకూవర్) విశ్వ విద్యాలయములో చేరాడు. అక్కడ అతను తన పరిశోధనను ప్రారంభించాడు. అటు పిమ్మట 1960 లో అమెరికా లోని విస్కాన్సిన్ విశ్వ విద్యాల యములో (మెడిసన్) ఆచార్య నిగా చేరాడు. 1966 లో అమెరికన్ పౌరసత్వం పొందాడు. 1970లో ప్రతిష్ఠాత్మకమైన మశాచుసెట్స్ సాంకేతిక సంస్థలో రసాయన శాస్త్ర ఆచార్యునిగా చేరాడు. 2007లో పదవీ విరమణ చేశాడు. అప్పటి నుండి గౌరవ ఆచార్యునిగా పరిశోధనలు సాగించాడు. జీవ శాస్త్రవేత్తలు ఎప్పటినుండో ఎదుర్కొంటున్న ప్రశ్న.. ప్రయోగశాలలో జీవాన్ని కృత్రిమంగా సృష్టించడం సాధ్యమేనా? ఈ దిశలో వంశ పారంపర్యముగా సంక్రమించు జీవ నిర్మాణానికి దోహదం చేసే "కృత్రిమ జీన్"ను సృష్టించ గలిగాడు. వరుసగా ఉన్న కృత్రిమ జీన్ (డీఎన్ఏ ) ముక్కను ప్రయోగ శాలలో మొదటిసారిగా సృష్టించాడు. డీఎన్ఏ ముక్కలను అతికించు డీఎన్ఏ లిగసే అనబడు ఎంజైమును కనుగొన్నాడు. ఈ పరిశోధనల మూలముగా ఆధునిక జీవశా



స్త్రములో ఒక విప్లవము వచ్చింది. 1968 లో వైద్య శాస్త్రములో నోబెల్ బహుమతి లభించింది. రాబర్ట్ హెూలీ, మార్షల్ నైరెన్‌బర్గ్‌లతో కలిసి అందుకున్నాడు. 1952లో స్విస్ జాతీయురాలైన ఎలిజబెత్ సిబ్లర్ ను వివాహ మాడాడు. వీరికి ముగ్గురు పిల్లలు: జూలియా ఎలిజబెత్, ఎమిలీ యాన్నె మరియూ డేవ్ రాయ్. మెడిసిన్ లో నోబెల్ బహుమతి (1968), గైరిందర్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ అవార్డు, లూయిసా స్థూల హెూర్విట్జ్ బహుమతి, ప్రాథమిక మెడికల్ రీసెర్చ్ ఆల్బర్ట్ లస్కెర్ అవార్డు, విల్లార్డ్ గిబ్స్ అవార్డు పద్మ విభూషణ్ అవార్డులను అందుకున్నాడు. అలాగే డీఎన్ఏ ముక్కలను అతికించు 'డిఎన్ఏ లిగసె' అనబడుఎంజైమును కనుగొన్నారు. ఈ పరిశోధనల మూలముగా ఆధునిక జీవశాస్త్రములో ఒక విప్లవము వచ్చింది. 1968లో ఫిజియాలజీ/ మెడిసిన్‌లో కణాల జన్యు సంకేతాన్ని కలిగి ఉన్న న్యూక్లియిక్ ఆమ్లాలలో న్యూక్లియోటైడ్ల క్రమం, కణాల ప్రోటీన్ల సంశ్లేషణను ఎలా నియంత్రిస్తుందో చూపించే పరిశోధన కోసం 1968 ఫిజియాలజీ లేదా మెడిసిన్ కొరకు నోబెల్ బహుమతిని మార్షల్ డబ్ల్యూ. నైరెన్‌బర్గ్ మరియు రాబర్ట్ డబ్ల్యూ హెూలీలతో కలిసి ఖోరానా నోబెల్ పురస్కారం పంచుకున్నారు. నోబెల్ బహుమతి పొందిన తరువాత ఒక సందర్భంలో, డాక్టర్ ఖోరానా ఇలా వ్రాశాడు: 'పేదవాడు అయినప్పటికీ, నా తండ్రి తన పిల్లలకు విద్యను అందించడానికి జీవితాన్ని అంకితమిచ్చాడు. సుమారు 100 మంది నివసించే గ్రామంలో ఏకైక అక్షరాస్యత కుటుంబం మేము.' అర్థ శతాబ్దానికి పైగా, డాక్టర్ ఖోరానా - వేలాది మంది విద్యార్థులకు శాస్త్రీయ విద్యను అందించడం ద్వారా, మానవ జ్ఞాన రంగాలను అభివృద్ధి చేయడం ద్వారా తన తండ్రి వారసత్వాన్ని కొనసాగించాడు.



## ప్రభుత్వ విద్యకు కొత్త వెలుగులు

తెలంగాణా ప్రభుత్వం 11,062 టీచర్ పోస్టు లకు పరీక్షలు నిర్వహించి చరిత్రలో ఎప్పుడూ లేని వి ధంగా కేవలం 70 రోజుల్లోనే నియామక ప్రక్రియ పూర్తి చేసి అటు నిరుద్యోగుల కుటుంబాల్లో ఇటు ప్రభుత్వ బడుల్లో విద్య అభ్యసించే విద్యార్థుల భవిష్యత్‌కి కొత్త వెలుగులు తీసుకువచ్చింది. 15 వేల మంది టీచర్లకు ప్రమోషన్స్ ఇచ్చింది. 20 వేల మంది టీచర్లను బదిలీ చేసింది. విద్యా కమిషన్ ఏర్పాటు చేసింది. ఇంటిగ్రేటెడ్ గురుకుల వ్యవస్థకి నాంది పలికింది. స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుంది. డైట్ మెస్ చార్జీలు పెం చింది. మండల విద్యా అధికారులను నియమించింది. ఇలా సీఎం, మంత్రులు విద్యా వ్యవస్థపై పూర్తి స్థాయిలో దృష్టి ఉంచడం మంచి పరిణామం. ఇటీవల టీచర్ల ప్రమోషన్ల ద్వారా ఏర్పడిన ఖాళీలు, పదవీ విరమణ ద్వారా ఏర్పడిన ఖాళీలు కలిపి మరొక 15 వేల ఖాళీలు ఉన్నాయి. జాబ్ క్యాలెండర్ ప్రకారం, ఫిబ్రవరి లేదా మార్చి నెలలో మరొక డీఎస్సీ జారీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకై మరోసారి టెట్ నోటిఫికేషన్ సైతం జారీ చేశారు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత గత 10 సంవత్సరాల్లో ఒకే ఒక్క డీఎస్సి 2017 (టీఆర్టి) ద్వారా 8792 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. అదీ కూడా తప్పనిసరి పరిస్థితుల్లో జారీ చేసింది. ఆ తర్వాత అభ్యర్థులు 2021 నుంచి అనేక ఆందోళనలు చేస్తే అసెంబ్లీ ఎన్నికల ముందు 5089 అరకొర పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఎన్నికల్లో ప్రభుత్వం మారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే అభ్యర్థులు ఒత్తిడి చేయగానే లోక్‌సభ ఎన్నికల ముందు పాత నోటిఫికేషన్ రద్దు చేసి 11,062 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసి పరీక్షలు నిర్వహించి ఫలితాల వెల్లడి నియామక ప్రక్రియ రికార్డ్ సమయంలో పూర్తి చేసింది. ప్రస్తుతం ఉన్న టీచర్లలో ఎక్కువమంది 40 సంవత్సరాల లోపే ఉన్నారు.. వారు ఉద్యోగం బాధ్యతగా వ్యవహరించి తమ సొంత పిల్లలకు ఏ రకమైన విద్య అందించాలి. వారు ఉపాధ్యాయ సంఘాలు టీచర్ల సమస్యలపైనే డిమాండ్స్ కాకుండా విద్యార్థులు భవిష్యత్‌కి కొత్త బాటలు వేయాలి. అందులో భాగంగా తమ డిమాండ్స్ ఉండాలి.. ఇప్పుడు ఏ విధంగా అయితే త్వరితగతిన ఖాళీలు భర్తీ చేసారో ప్రతిసారీ అలాగే నియామక ప్రక్రియ పూర్తి చేయాలి. ప్రభుత్వ బడులకు మళ్లీ పూర్వ వైభవం రావాలని ఆ దిశగా ప్రభుత్వం, టీచర్లు అడుగులు వేయాలని ఆశిద్దాం..

# ఈ గింజలు రోజుకు గుప్పెడు తింటే చాలు..




గుమ్మడి గింజలు.. వీటిని క్రమం తప్పకుండా మనం తీసుకునే ఆహారంలో భాగం చేసుకోవటం వల్ల ఊహించని లాభాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఈ గింజల్లో విటమిన్ ఇ, ఫైబర్, ఐరన్, కాల్షియం, బి 2, ఫోలేట్, బీటా కెరోటిన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు ఉన్నాయి.ఇవన్నీ కూడా మన బాడీకి అనేక రకాలుగా ఉపయోగపడతాయి. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం చాలా మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి గింజల్ని రెగ్యులర్‌గా తింటే భయంకరమైన ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని చెబుతున్నారు.గుండె సమస్యల నుంచి తప్పించుకునేందుకు గుమ్మడిగింజల్లోని మెగ్నీషియం హెల్ప్ చేస్తుంది. నిద్రలేమి సమస్యలతో బాధపడేవారికి గుమ్మడిగింజలు చక్కని వరం. ఎందుకంటే, ఈ గింజల్లో ట్రిప్టోఫాన్, అమైనో యాసిడ్స్ మంచి నిద్రని అందిస్తాయి. వీటితో పాటు ఇందులోని కాపర్, జింక్, సెలీనియం నిద్ర నాణ్యతను పెంచుతాయి. వీటిని తీసుకోవడం వల్ల హాయిగా నిద్రపడుతుంది. ఈ గుమ్మడి గింజల్లో పుష్కలంగా మెగ్నీషియం ఉంటుంది. వీటిని తినడం వల్ల బాడీలో కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీంతోపాటు హైబీపి కూడా తగ్గుతుంది. ఈ రెండు సమస్యలున్నవారికి గుమ్మడిగింజలు హెల్దీ స్నాక్ అని చెప్పొచ్చు. వీటిని తినడం వల్ల ఇమ్యూనిటీ కూడా పెరుగుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల వంటి సమస్యల్ని దూరం చేసుకోవచ్చు. బరువు తగ్గించడంలో ఫైబర్ కీ రోల్ పోషిస్తుందని అందరికీ తెలిసిందే. దీనికోసం కూరగాయలు, ఆకుకూరలు తింటారు. అయితే, వాటిని తినలేని వారు ఈ చిన్ని గింజల్ని తీసుకోవచ్చు. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి, కడుపు నిండుగా ఉండి త్వరగా బరువు తగ్గుతారు. ఈ గింజలు రెగ్యులర్‌గా తింటే స్ట్రోక్, గుండె సమస్యలతో మరణాల ప్రమాదం తగ్గుతుంది. గుమ్మడిగింజల్లో పీచు, పిండి పదార్థాలు బాడీలో ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగ్గా చేస్తాయి. దీంతో పాటు రక్తంలో చక్కెరని తగ్గిస్తాయి. దీనికోసం రెగ్యులర్‌గా గుమ్మడి గింజల్ని తీసుకోవడం మంచిదని గుర్తుపెట్టుకోండి. గుమ్మడిగింజల్లో సహజంగానే జింక్, ఫాస్పరస్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఎముకల్ని బలంగా చేస్తాయి. వయసు పెరిగే కొద్దీ వచ్చే ఎముకల సంబంధిత సమస్యల్ని దూరం చేసుకోవడానికి గుమ్మడిగింజలు తీసుకోవడం మంచిది.

# తామర రేకులతో టీ..
## ప్రతిరోజూ తాగితే ఎన్ని లాభాలో..




తామర పువ్వులో ఉండే విటమిన్ బి, సి, ఐరన్ వంటి పోషకాలు గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కార్డియాక్ అరెస్ట్ వంటి గుండె సంబంధిత సమస్యలలో లోటస్ టీ టానిక్ గా పనిచేస్తుందని డాక్టర్ దీక్షా భావ్సర్ తెలిపారు.తామర పువ్వుతో తయారు చేసిన టీ రక్తపోటును నియంత్రిస్తుంది. ఈ టీని క్రమం తప్పకుండా తాగడం ద్వారా హైబీపీ సమస్యను అధిగమించవచ్చు. అయితే లో బీపీతో ఇబ్బంది పడుతున్న వారు నిపుణుల సలహా మేరకే తీసుకోవాలి. తామర పువ్వులో ఉండే అపోమోర్ఫిన్ , న్యూసిఫెరిన్ అనే పోషకాలు ఒత్తిడి, నిరాశ, ఆందోళనను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. తామర పువ్వుతో చేసిన టీని క్రమం తప్పకుండా తాగడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అధిక దాహంతో బాధపడేవారికి లోటస్ టీ కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. లోటస్ టీలో ఉండే పోషకాలు దాహం తీర్చడంలో సహాయపడతాయి. లోటస్ ఫ్లవర్ టీ శరీర ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడానికి కూడా సహాయపడుతుంది. పీరియడ్స్ సమయంలో చాలా నొప్పి, తిమ్మిరి ఉన్న మహిళలకు తామర పువ్వులతో తయారు చేసిన టీ ప్రయోజనకరంగా ఉంటుంది. పీరియడ్స్ సమయంలో రోజూ 2 కప్పుల ఈ టీ తాగితే ఉపశమనం లభిస్తుంది. తామర పువ్వులతో టీ తయారు చేయడానికి, ముందుగా ఒక గిన్నెలో ఒక గ్లాసు నీటిని మరిగించండి. ఇప్పుడు ఈ మరుగుతున్న నీటిలో తామర పువ్వులు వేసి కాసేపు ఉడికించాలి. ఇలా చేసేటప్పుడు నీరు, తామర పువ్వుల నిష్పత్తిని 4:1గా ఉంచాలి. దీని తరువాత, ఈ టీని 2 గంటలు చల్లబరచడానికి పక్కన ఉంచండి. ఈ నీటి మిశ్రమం చల్లారిన తర్వాత వడగట్టి అందులో కొద్దిగా గులాబీ సారాన్ని కలపాలి. రుచికరమైన లోటస్ టీ రెడీ అయినట్టే. కావాలనుకుంటే ఈ టీలో తేనె కలుపుకుని తాగితే రుచిగా ఉంటుంది.

# గ్యాస్ సమస్య ఉందా..
## ఇలా నిద్రిస్తే ఉపశమనం ఉంటుందట?



నేటి ఆధునిక యుగంలో మనిషి లైఫ్ ఎంత బిజీగా మారిపోయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఒకప్పుడు ఆరోగ్యమే మహాభాగ్యం అని నమ్మిన మనిషి.. ఇక ఇప్పుడు ఆ ఆరోగ్యాన్ని పట్టించుకోవడం పూర్తిగా మానేశాడు.ళా పాల లేకుండా పడుకోవడం.. ఇక ఆరోగ్యం గురించి పట్టించుకోకుండా ఏది పడితే అది తినేయడం.. ఇక ఎక్కువగా శారీరక శ్రమ లేని పనులను ఎంచుకోవడం లాంటివి చేస్తున్నారు. తద్వారా ఇలా మారుతున్న మనుషుల అలవాట్లు ఎన్నో అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయి.అయితే నేటి రోజుల్లో పౌష్టికాహారం తినడం కంటే మసాలాలు దట్టించిన ఆహారం తినడానికి ఎక్కువగా ఆసక్తిని కనబరిస్తున్నారు జనాలు. అదే సమయంలో ఇక సమయం సందర్భం లేకుండానే కడుపు నింపుకోవడానికి ట్రై చేస్తున్నారు. ఇలాంటి ఆహారపు అలవాట్లు ఉండి నేటి జనాలు ఎక్కువగా బాధపడుతున్న సమస్యల్లో గ్యాస్ సమస్య కూడా ఒకటి అన్న విషయం తెలిసిందే. అయితే ఇలా గ్యాస్ సమస్య ఉన్నవాళ్లు పదిమందిలోకి వెళ్లి ఏదైనా ఆహారం తీసుకోవాలన్న కూడా కాస్త ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది. అదే సమయంలో గ్యాస్ సమస్యతో బాధపడుతున్న వారు గుండెలో మంటగా అనిపించడం కూడా అప్పుడప్పుడు ఫీల్ అవుతూ ఉంటారు. అయితే ఇలా గ్యాస్ సమస్య ఉన్నవారు పడుకునే దశను మార్చుకుంటే కాస్త ఉపశమనం పొందే అవకాశం ఉంటుందట. ఒకవేళ గ్యాస్ సమస్య వచ్చి గుండెల్లో మంటగా అనిపిస్తే ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల ఉపశమనం పొందవచ్చు అని వైద్యులు సూచిస్తున్నారు. కడుపులో గ్యాస్ ప్రాబ్లం వల్ల ఛాతిలో మంట వస్తూ ఉంటుంది అప్పుడప్పుడు. అయితే అప్పుడు ఆసరాగా దిండ్లు పెట్టుకొని పడుకుంటే మంట తీవ్రత తగ్గే ఛాన్స్ ఉంటుందట. ఛాతిలో మంట రావడానికి గ్యాస్ట్రో ఒసోఫాగియల్ రిఫ్లక్స్ అంటారట. అయితే రాత్రంతా ఒకే వైపు పడుకోవలసిన అవసరం లేదని మరి కొంతమంది వైద్యులు సూచిస్తున్నారు.

# భోజనం తిన్న వెంటనే కడుపు నొప్పి వస్తుందా?



నేటి జీవనశైలి, ఆహారం అలవాట్ల కారణంగా పలురకాల ఆరోగ్య సమస్యలు దాడిచేస్తున్నాయి. ముఖ్యంగా అల్పాహారం తీసుకున్న మొదలు నిద్రపోయే వరకు మనం చేసే చిన్న చిన్న పొరపాట్లు మన ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి.కొందరికి భోజనం చేసిన వెంటనే కడుపునొప్పి వస్తుంది. కొంచెం తిన్నా కూడా ఎక్కువ తిన్నట్లు అనిపిస్తుంది.కడుపులో అల్సర్, థైరాయిడ్, గుండెల్లో మంట, మలబద్ధకం, ఒత్తిడి కారణంగా ఏదైనా తిన్న తర్వాత కూడా కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంది. కాబట్టి తిన్న వెంటనే కడుపునొప్పి రాకుండా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటిస్తే సరిపోతుంది. ఆహారం జీర్ణం కావడానికి నీరు అవసరం. కానీ చాలా మంది అవసరమైన దానికంటే తక్కువ నీరు తాగుతారు. దీని వల్ల శరీరంలో నీటి లోపం ఏర్పడి తిన్న ఆహారం సరిగా జీర్ణం కాదు. ఇది కడుపులో నొప్పి లేదా తిమ్మిరి అనుభూతిని కలిగిస్తుంది. కాబట్టి, భోజనం తర్వాత, రోజూలో అధికంగా నీరు త్రాగే అలవాటును పెంచుకోవాలి. చాలా మంది భోజనం చేసిన వెంటనే మంచం మీద పడుకుంటారు. పడుకున్నప్పుడు కడుపులోని ఆమ్లం వెనుకకు, పైకి కదులుతుంది. తిన్న వెంటనే పడుకునే అలవాటు వల్ల కడుపు నొప్పి, తిమ్మిర్లు వస్తాయి. అలాగే కొంతమంది అతిగా తింటారు. ఒకేసారి ఎక్కువ ఆహారం తీసుకోవడం వల్ల కడుపు నొప్పి వస్తుంది. అలాగే పేలవమైన జీర్ణక్రియ కడుపు నొప్పికి కారణం కావచ్చు. కాబట్టి నెమ్మదిగా జీర్ణమయ్యే, అసిడిక్ ఫుడ్, బ్రెడ్, స్పైసీ ఫుడ్ జీర్ణమవడం కష్టమైన ఆహారాన్ని వీలైనంత తగ్గించడం మంచిది. పండ్ల రసం, ప్రాసెస్ చేసిన చీజ్ వంటి ఆమ్ల ఆహారాలు తీసుకోవడం కూడా కడుపు నొప్పికి కారణం అవుతాయి. అలాగే భోజనం చేసిన వెంటనే స్వీట్స్ తీసుకోవడం తగ్గించాలి. ఇలా చేయడం వల్ల ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. తిన్న తర్వాత కడుపునొప్పి రాకుండా ఉండాలంటే కాసేపు నడవడం అలవాటు చేసుకోవాలి. రాత్రి భోజనం చేసిన తర్వాత కనీసం అరగంటైనా నడవాలని నిపుణులు చెబుతున్నారు. ఇది కడుపు సంబంధిత సమస్యలను నివారిస్తుంది.



# ఆకు కూరల్లో ఇది అమృతం..!

ఆకుకూరల్లో ఉండే పోషకాలు శరీరానికి ఎన్నో రకాలుగా ప్రయోజనాలు ఇస్తుంది. అత్యంత పోషకాలు ఉన్న ఆకు కూరలలో తోటకూర ఒకటి. అయితే ఈ తోటకూరలో ప్రధానంగా ఆకుపచ్చ, ఎరుపు తోటకూర అనే రెండు రకాలు ఉన్నాయి.తోటకూరతో పోలిస్తే ఎర్ర తోటకూర లో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. రోజూ ఎర్ర తోటకూర తింటే వచ్చే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. ఎర్ర తోటకూరలో విటమిన్-ఏ, సి, ఈ, బి, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్, ఫాస్పరస్,ప్రోటీన్, మాంగనీస్, ఐరన్, కాపర్, జింక్, యాంటీ ఆక్సిడెంట్స్ వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వారంలో కనీసం రెండుసార్లు ఈ ఆకుకూరను తింటే హెల్త్‌కి మంచిది. రక్తంలో హిమోగ్లోబిన్ లెవల్స్ పెంచడంలో ఎర్ర తోటకూర బాగా పనిచేస్తుంది. హిమోగ్లోబిన్ తక్కువ ఉన్నవారు ఆహారంలో ఎర్ర తోటకూర తింటే మంచిది. ఎర్ర తోటకూర జీర్ణ సమస్యలను సులభతరం చేస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను, మలబద్ధకం,గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం చేయడానికి సహాయపడుతుంది. కంటి ఆరోగ్యానికి ఎర్ర తోటకూర చాలా మంచిది. కంటి చూపు, కంటి,చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రక్తాన్ని శుద్ధి చేయడానికి ఎర్ర తోటకూర ఎంతగానో ఉపయోగపడుతుంది. వృద్ధాప్య లక్షణాలను దూరం చేసి.. చర్మంపై ముడతలు, మొటిమలను పోగొట్టి ముఖాన్ని అందంగా కాంతివంతంగా ఉండేలా ఎర్ర తోటకూర చేస్తుంది. మన శరీరంలో అనేక ఆరోగ్య సమస్యలు, వ్యాధుల నుంచి దూరం చేసి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో ఎర్ర తోటకూర బెస్ట్ ఆహారం. ఎర్ర తోటకూర విటమిన్-సి, రోగనిరోధక వ్యవస్థను పెచుతుంది.

# తలనొప్పికి ట్యాబ్లెట్ వేస్తున్నారా..?
## ఇక చాలు.. ఈ చిట్కాలతో రిలీఫ్..

నేటి ఉరుకులు, పరుగుల జీవితంలో తలనొప్పి అనేది ఒక సాధారణ సమస్యగా మారింది. తలనొప్పి సమస్య ఏ వయస్సులోనైనా రావొచ్చు.. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరిలోనూ కనిపిస్తుంది.. తలనొప్పి రోజువారీ కార్యకలాపాలపై ప్రభావం చూపుతుంది. ఒత్తిడి, పెరిగిన ఆందోళన, అలసట, ఎక్కువ పని లేదా ఏదైనా చెడు అలవాటు వంటివి అనేక కారణాలు ఉండవచ్చు. కొన్నిసార్లు తలనొప్పి భరించలేనిదిగా మారుతుంది. అయితే, తలనొప్పి వస్తే చాలా మంది పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్లను వినియోగిస్తుంటారు.. చిటికి మాటికి వచ్చే తలనొప్పికి నొప్పి నివారణ మందులు తీసుకోవడం ఆరోగ్యం పెను ప్రభావం చూపుతుంది. పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో.. తలనొప్పి వచ్చినప్పుడు కొన్ని ప్రత్యేకమైన ఇంటి నివారణలను ప్రయత్నిస్తే.. నొప్పి సమస్యను దూరం చేసుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. తలనొప్పి వదిలించుకోవడానికి ఇంటి నివారణ చిట్కాలు.. హైడ్రేటెడ్ గా ఉండండి: తలనొప్పికి ఒక సాధారణ కారణం శరీరంలో నీరు లేకపోవడం. రోజూ కనీసం 8-10 గ్లాసుల నీరు తాగడం వల్ల డీహైడ్రేషన్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇంకా తలనొప్పిని కూడా తగ్గిస్తుంది. యోగా - ధ్యానం: ధ్యానం మానసిక ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. ఇది సాధారణ రోజుల్లో కూడా చేయాలి. రోజూ దీన్ని ఆచరించడం వల్ల ఒత్తిడిని తగ్గించి, తలనొప్పిని దూరం చేసుకోవచ్చు. నట్స్ తినండి: నట్స్ మానసిక ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. వాల్‌నట్‌లు, బాదంపప్పులు, జీడిపప్పు వంటి గింజలను తినడం వల్ల తలనొప్పి తగ్గుతుంది. ఎందుకంటే వాటిలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది.. ఇది తలనొప్పిని దూరం చేస్తుంది. అల్లం టీ: అల్లం టీ తాగడం వల్ల తలనొప్పి తగ్గుతుంది. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది తలనొప్పిని తగ్గిస్తుంది. చాలా మందికి, అల్లం టీ సాధారణ రోజుల్లో కూడా మానసిక నొప్పి నివారిణిగా పనిచేస్తుంది. విశ్రాంతి: భరించలేని తలనొప్పి ఉన్నప్పుడు విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం. ఇది మనస్సును ప్రశాంతంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీరు ప్రతి విషయాన్ని ఆలోచించకుండా వదిలేస్తే బాగా నిద్ర ప్రయత్నించండి.






# రూ.80వేల దిగువన బంగారం



ఇటీవల అమాంతం పెరిగి నింగినంటిన బంగారం ధర కొంత తగ్గి కొనుగోలుదారులకు స్వల్ప ఉపశమనం కలిగించింది. ఎట్టకేలకు రూ.80వేల దిగువకు తగ్గింది. అంతర్జాతీయ పరిణామాలకు తోడు దేశీయంగా డిమాండ్ పడిపోవడంతో ధరలు దిగివచ్చాయి. గుడ్‌రిటర్న్స్ ప్రకారం.. గురువారం న్యూఢిల్లీలో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.1790 తగ్గి రూ.78,710గా పలికింది. 22 క్యారెట్లపై రూ.1650 తగ్గి రూ.72,150గా నమోదయ్యింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్క ఔన్స్ పసిడిపై 75 డాలర్ల మేర తగ్గి 2660 డాలర్లకు దిగివచ్చింది. అక్టోబర్ 30న ఏకంగా 2801 డాలర్ల గరిష్ట ధర పలికింది. దేశీయంగా దీపావళి పండుగ సమయంలో గతేడాదితో పోల్చితే 15 శాతం మేర అమ్మకాలు తగ్గడంతో డిమాండ్ దెబ్బతింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ గెలుపొందడంతో డాలర్‌కు డిమాండ్ పెరగడం కూడా పసిడి ధర తగ్గుదలకు కారణమయ్యింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర రూ.78,560గా, 22 క్యారెట్ల ధర రూ.72,000గా పలికింది. కిలో వెండిపై రూ.3,000 తగ్గి రూ.1,02,000గా నమోదయ్యింది.

# ట్రంప్ జోష్ ఒక్కరోజులోనే ఆవిరి..

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యాక ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్లకు మంచి జోష్ వచ్చింది. పసిడి, చమురు ధరలు దిగొస్తున్నాయి. అంతేకాకుండా ఇన్వెస్టర్లలో కూడా కొత్త ఉత్సాహం వచ్చింది. దీంతో బుధవారం మన మార్కెట్ భారీ లాభాలతో దూసుకెళ్లింది. మార్కెట్లు మళ్లీ పుంజుకుంటాయని ఆర్థిక నిపుణులు కూడా విశ్లేషించారు. కానీ అదంతా వట్టిదేనని తేలిపోయింది. కొన్ని గంటల్లోనే సూచీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. గురువారం ప్రారంభంలో నష్టాలతో ప్రారంభమైన సూచీలు.. చివరిదాకా అలాగే ట్రేడ్కై ముగిశాయి. సెన్సెక్స్ 836 పాయింట్లు నష్టపోయి 79, 541 దగ్గర ముగియగా.. నిఫ్టీ 284 పాయింట్లు నష్టపోయి 24, 199 దగ్గర ముగిసింది. ఇక రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే రూ.84.37 దగ్గర తాజా రికార్డుతో ముగిసింది. నిఫ్టీలో హిందాల్కో ఇండస్ట్రీస్, ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ భారీగా నష్టపోగా.. అపోలో హాస్పిటల్స్, హెచ్‌డిఎఫ్‌సీ లైఫ్, ఎస్‌బీఐ, టీసీఎస్, ఎల్ అండ్ టీ లాభపడ్డాయి. ఆటో, మెటల్, పవర్, టెలికాం, ఫార్మా, రియాల్టీ 1-2 శాతం క్షీణించడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం చొప్పున క్షీణించాయి.

## అధ:పాతాళానికి రూపాయి..



అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ అధ:పాతాళానికి పడిపోయింది. చరిత్రలో ఇది వరకు ఎప్పుడూ లేని విధంగా 84.37 కనిష్టాన్ని చవి చూసింది. గురువారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ ఆరు పైసలు పతనమై 84.37 స్థాయికి దిగజారింది. అమెరికా డాలర్ బలపడటానికి తోడు దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్లు వరుసగా ఈక్విటీలను తరలించుకుపోవడంతో రూపాయిపై ఒత్తిడిని పెంచాయి. చమురు ధరలు పెరగడమూ, యుఎస్ ఫెడ్ మీటింగ్ అంశాలు ప్రతికూల ప్రభావం చూశాయి. వారాంతంలో ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ 84.26 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో గరిష్ఠ స్థాయి 84.26 కనిష్ట స్థాయిని తాకింది. ఇంతక్రితం సెషన్‌లోనూ రూపాయి విలువ 22 పైసలు కోల్పోయి.. 84.31 వద్ద ముగిసింది. వరుసగా రూపాయి విలువ పడిపోవడంతో దిగుమతులు భారం కావడంతో పాటు విదేశీ అప్పులపై అధికంగా చెల్లింపులు చేయాల్సి వస్తుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడిని పెంచుతుంది.

## ముగిసిన జెట్ ఎయిర్‌వేస్ ప్రస్థానం..

ఆర్థిక కష్టాలతో కుదేల్కైన దేశీయ విమానయాన సంస్థ జెట్ ఎయిర్‌వేస్ ప్రస్థానం సమాప్తమైంది. విమానయాన సంస్థకు చెందిన ఆస్తులను విక్రయించడానికి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది. దివాలా పరిష్కార ప్రయత్నాలు విఫలమవ్వడంతో.. రుణదాతలు, ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సీజేఐ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. ఆర్థిక కష్టాలతో జెట్ ఎయిర్‌వేస్ 2019లోనే కార్యకలాపాలు నిలిపివేసింది. దీంతో ఈ వ్యవహారం నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌కు వెళ్లగా.. అక్కడ దివాలా ప్రక్రియ మొదల్కైంది. ఇందులో జలాన్- కర్లాక్ కన్సార్షియం బిడ్డింగ్‌లో జెట్ ఎయిర్‌వేస్‌ను దక్కించుకుంది. తర్వాత కన్సార్షియానికి, రుణదాతలకు మధ్య విభేదాలు నెలకొన్నాయి. దీంతో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని రుణదాతలు ఎన్‌సీఎల్‌ఏటీకి వెళ్లారు. యాజమాన్య హక్కుల బదిలీ విషయంలో ఎన్‌సీఎల్‌టీ ఇచ్చిన ఆదేశాలను అప్పిలేట్ ట్రైబ్యునల్ కూడా సమర్థించింది. అప్పిలేట్ ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా ఎస్‌బీఐ, ఇతర రుణదాతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సీజేఐ, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా తీర్పు వెలువరించింది. ఎన్‌సీఎల్‌ఏటీ ఆదేశాలను పక్కనపెట్టింది. దివాలా ప్రక్రియలో విమానయాన సంస్థను చేజిక్కించుకున్న జలాన్ కర్లాక్ కన్సార్షియం.. ఉ ద్యోగుల జీత భత్యాలు, నిధులు వెచ్చించడంలో విఫలమైనందున రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించి లిక్విడేషన్‌కు ఆదేశాలు ఇచ్చింది. రుణదాతలు, ఉద్యోగులు, ఇతర భాగస్వామ్య పక్షాల ప్రయోజనార్థం ఈ ఆదేశాలు జారీ చేసింది. దీంతో జెట్ ఎయిర్‌వేస్ ఆస్తులను నగదుగా మార్చనున్నారు. వాస్తవాలను పూర్తిగా పరిశీలించకుండా జలాన్ కర్లాక్ కన్సార్షియానికి అనుకూలంగా తీర్పు వెలువరించినందుకు నేషనల్ లా ట్రిబ్యునల్‌ను కూడా కోర్టు మందలించింది.




# ఎంఅండ్ఎం లాభం రూ.3,171కోట్లు




మహీంద్రా అండ్ మహీంద్రా, సెప్టెంబరు త్రైమాసికంలో రూ.3,171 కోట్ల ఏకీకృత పన్ను తరవాత లాభాన్ని ఆర్జించింది. 2023-24 ఇదే కాల లాభం రూ.2,348 కోట్లతో పోలిస్తే, ఇది 35% అధికం. ఇదే సమయంలో ఆదాయం రూ.34,436 కోట్ల నుంచి 10% అధికమై రూ.37,924 కోట్లకు చేరింది. స్టాండలోన్ ప్రాతిపదికన సెప్టెంబరు త్రైమాసికంలో రూ.3,840.88 కోట్ల నికరలాభాన్ని ఎం ఎం నమోదు చేసింది. 2023-24 ఇదే కాల లాభం రూ.3,393.06 కోట్ల కంటే ఇది 13.2% అధికం. ఇదే సమయంలో ఆదాయం రూ.24,394.79 కోట్ల నుంచి 12.94% పెరిగి రూ.27,553.26 కోట్లకు చేరింది. సమీక్షా త్రైమాసికంలో తమ వ్యాపార విభాగాలు పటిష్ఠంగా రాణించినట్లు ఎం,ఎం మేనేజింగ్ డైరెక్టర్ అనీశ్ షా తెలిపారు. వాహన, వ్యవసాయ పరికరాల విభాగాలు మార్కెట్ వాటాతో పాటు మార్జిన్లను పెంచుకుంటున్నాయని వివరించారు. ఏడాది క్రితంతో పోలిస్తే ఈ విభాగాల ఏకీకృత ఆదాయం రూ.18,869.30 కోట్ల నుంచి 15 % పెరిగి రూ.21,755 కోట్లుగా నమోద్కైంది. వాహన విభాగ పన్ను తరవాత లాభం రూ.1,015 కోట్ల నుంచి 40% అధికమై రూ.1,423 కోట్లకు చేరిందన్నారు. టెక్ మహీంద్రా కూడా మంచి గణాంకాలు నమోదు చేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా సమీక్షా త్రైమాసికంలో 2.31 లక్షల వాహనాలను విక్రయించినట్లు సంస్థ తెలిపింది. 2023-24 ఇదే కాల విక్రయాల కంటే ఇవి 9% అధికం. ఇదే సమయంలో యుటిలిటీ వాహనాల అమ్మకాలు కూడా రికార్డు స్థాయిలో 1.36 లక్షలకు చేరాయి. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు నిర్వహించే సంస్థ ఎన్‌సీసీ లిమిటెడ్, సెప్టెంబరు త్రైమాసికానికి ఏకీకృత ఖాతాల ప్రకారం రూ.5,224.36 కోట్ల ఆదాయంపై రూ.162.96 కోట్ల నికరలాభాన్ని నమోదు చేసింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో టర్నోవర్ రూ.4,746.40 కోట్లు, నికరలాభం రూ.77.34 కోట్లు ఉన్నాయి. త్రైమాసిక ఈపీఎస్ రూ.1.23 నుంచి రూ.2.60 కు పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 6 నెలలకు టర్నోవర్ రూ.10,782.69 కోట్లు, నికరలాభం రూ.372.88 కోట్లు, ఈపీఎస్ రూ.5.94 నమోదయ్యాయి.

# దాతృత్వంలో మేటి నాడార్



ప్రముఖ ఐటీ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్ వ్యవస్థాపకులు శివ్ నాడార్.. భారత దాతల జాబితాలో మరోసారి అగ్రస్థానంలో నిలిచారు. గురువారం విడుదల్కైన 'ఎడెల్‌గివ్-హురున్ ఇండియా ఫిలాంత్రఫీ లిస్ట్- 2024' ప్రకారం.. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో నాడార్ మొత్తం రూ.2,153 కోట్ల విరాళాలిచ్చారు. అంటే, రోజుకు సగటున రూ.5.9 కోట్లు దానం చేశారు. శివ్ నాడార్ ఫౌండేషన్ సంస్థల ద్వారా నాడార్, ఆయన కుటుంబం విద్య, సాంకేతిక సంబంధిత కార్యక్రమాలకు అధికంగా సాయం చేశారు. ఎడెల్‌గివ్-హురున్ దాతల జాబితాలో నాడార్ అగ్రస్థా నంలో నిలవడం గత ఐదేళ్లలో ఇది మూడోసారి. ఈ లిస్ట్‌లోని మరిన్ని ముఖ్యాం శాలు.. భారత కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఫౌండేషన్ గత ఆర్థిక సంవత్సరంలో రూ.407 కోట్ల విరాళాలిచ్చింది. దాంతో అంబానీ ఈ జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. రూ.352 కోట్ల విరాళాలతో బజాజ్ కుటుం బం మూడో స్థానంలో ఉంది. ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార మంగళం బిర్లా (రూ.334 కోట్లు), అదానీ గ్రూప్ అధిపతి గౌతమ్ అదానీ (రూ.330 కోట్లు) టాప్-5లో చోటు దక్కించుకున్నారు. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నందన్ నీలేకని (రూ.307 కోట్లు), తెలుగు తేజం కృష్ణ చివుకుల (రూ.228 కోట్లు), వేదాంత గ్రూప్ అధిపతి అనిల్ అగర్వాల్ (రూ.181 కోట్లు), సుస్మిత, సుబ్రతో బాగ్చీ (రూ.179 కోట్లు), రోహిణి నీలేకని (రూ.154 కోట్లు) టాప్ టెన్‌లోని మిగతా స్థానాల్లో నిలిచారు.

## అనిల్ అంబానీ కంపెనీపై నిషేధం

అనీల్ అంబానీ మరో తప్పుడు వ్యవహారం బయటపడిరది. రిలయన్స్ పవర్ తప్పుడు నకిలీ బ్యాంక్ గ్యారంటీల వ్యవహారంలో సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఇసిఐ) తీవ్ర చర్యలు తీసుకుంది. రిలయన్స్ పవర్, దాని అనుబంధ సంస్థలపైనా ఎస్ఇసిఐ మూడేళ్ల పాటు నిషేధం విధించింది. నకిలీ బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించినట్లు తేలడమే ఇందుకు కారణం. దీంతో భవిష్యత్తులో మూడేళ్ల పాటు ఈ కంపెనీ ఎస్ఇసిఐ నిర్వహించే ఎలాంటి బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు వీలు లేకుండా చర్యలు చేపట్టింది. జూన్‌లో 1 గిగావాట్ సోలార్ పవర్, 2 గిగావాట్ స్టాండలోన్ బ్యాటరీ ఎనర్జీ సోలార్ సిస్టమ్ కోసం ఎస్ఇసిఐ బిడ్లను ఆహ్వానించింది. ఇందులో రిలయన్స్ పవర్ అనుబంధ సంస్థ రిలయన్స్ ను బెస్ పాల్గొంది. అయితే చివరి రౌండ్ బిడ్డింగ్‌లో ఆ సంస్థ నకిలీ గ్యారెంటీలు అందించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఎస్ఇసిఐ వెల్లడిరచింది. దీంతో ఆ బిడ్డింగ్ ప్రక్రియను నిలిపివేసి, వెంటనే సంస్థపై చర్యలు తీసుకున్నట్లు ప్రకటించింది. రిలయన్స్ హోం ఫైనాన్స్ కంపెనీలో నిధుల మళ్లింపు ఆరోపణలతో ఇటీవలే అనిల్ అంబానీపై సెబీ ఐదేళ్ల పాటు నిషేధం విధించింది. తాజా ఎస్ఇసిఐ చర్య అంబానీని మరింత చిక్కుల్లో పడేసినట్లయ్యింది.





# తొలి టీ20 టీమ్ఇండియాదే..

## చిత్తుగా ఓడిన సఫారీలు

డర్బన్: సఫారీల గడ్డపై భారత యువ జట్టు అదరగొట్టింది. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి టీ20 పోరులో 61 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత సంజు శాంసన్ (107: 50 బంతుల్లో 10 సిక్స్‌లు, 7 ఫోర్లు) విశ్వరూపం చూపిన వేళ భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన సఫారీలు.. భారత బౌలర్ల దెబ్బకు 17.5 ఓవర్లలోనే 141 పరుగులకే పరిమితమయ్యారు. ఆ జట్టులో స్టార్ ఆటగాడు క్లాసెన్ (25) టాప్ స్కోరర్. మిగతావారు విఫలమయ్యారు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి 3, రవి బిష్ణోయ్ 3, అవేశ్ ఖాన్ 2, అర్ష్‌దీప్ సింగ్ ఒక వికెట్ పడగొట్టారు. ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన మూడో టీ20లో శతకం చేసిన శాంసన్ దక్షిణాఫ్రికాపై మరోమారు అలాంటి ప్రదర్శనే చేశాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన సంజు నెమ్మదిగా ఇన్నింగ్స్‌ను మొదలెట్టాడు. కేశవ్ మహరాజ్ వేసిన మూడో ఓవర్‌లో జూలు విదిల్చిన శాంసన్ వరుసగా ఫోర్, సిక్స్ బాది



ఒక్కసారిగా ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చాడు. నాలుగో ఓవర్లో తొలి బంతికే మరో ఓపెనర్ అభిషేక్ శర్మ (7) ఔటైనప్పటికీ తర్వాత వచ్చిన సూర్యకుమార్ యాదవ్ (21: 17 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్స్)తో కలిసి ఇన్నింగ్స్‌ను పరుగులు పెట్టించాడు. దీంతో భారత్ ఐదు ఓవర్లకు 49 పరుగులతో నిలిచింది. 8 ఓవర్లో పీటర్ బౌలింగ్‌లో రెండు సిక్స్‌లతో అర్ధశతకం చేసిన సంజు.. ఆ తర్వాత సైతం అదే ఊపును కొనసాగించాడు. 9వ ఓవర్లో పాట్రిక్ బౌలింగ్‌లో సూర్య క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. 10 ఓవర్లకు భారత్ 2 వికెట్ల 99 పరుగులతో నిలిచింది. అనంతరం క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ (33)తో కలిసి శాంసన్ విజృంభించాడు. ఈ క్రమంలో శాంసన్ 47 బంతుల్లో శతకం చేశాడు. 15 ఓవర్లకు ముగిసే సరికి భారత్ 167 పరుగులతో నిలిచింది. అయితే 15 ఓవర్లో తిలక్ వర్మ, ఆ తర్వాతి ఓవర్లో శాంసన్ ఔట్ కావడంతో భారత్ స్కోర్ నెమ్మదించింది. తర్వాత వచ్చిన బ్యాటర్లు హార్దిక్ (2), రింకు సింగ్ (11), అక్షర్ పటేల్ (7) భారీ స్కోర్ చేయలేకపోయారు.



## పాకిస్థాన్ ముందు తోక ముడిచిన ఆస్ట్రేలియా

అడిలైడ్ వన్డేలో పాక్ జట్టు ఆస్ట్రేలియాను ఏకపక్షంగా ఓడిరచింది. మెల్‌బోర్న్‌లో ఓటమిపాల్కెన పాకిస్థాన్ జట్టు.. అడిలైడ్‌లో ఆస్ట్రేలియాకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా భారీ విజయం సాధించి సిరీస్‌ను 1-1తో సమం చేసింది. అడిలైడ్ వన్డేలో ఆస్ట్రేలియా జట్టు ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ మ్యాచ్ లో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్స్, బౌలర్లు తమ సత్తాను ప్రదర్శించలేకపోయారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా కేవలం 35 ఓవర్లలో 163 ??పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయ్యింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేపట్టిన పాకిస్థాన్ జట్టు 26.3 ఓవర్లలో ఈ లక్ష్యాన్ని సాధించింది. అడిలైడ్ మైదానంలో 28 ఏళ్ల తర్వాత ఆస్ట్రేలియాను ఓడిరచిన పాకిస్థాన్‌కు ఈ విజయం చాలా ప్రత్యేకం. 1996లో అడిలైడ్‌లో జరిగిన వన్డేలో పాకిస్థాన్ చివరిసారిగా ఆస్ట్రేలియాను ఓడిరచింది. సామ్ అయూబ్, హారీస్ రవూఫ్‌ల కారణంగా ఆస్ట్రేలియాకు ఎక్కువ నష్టం వాటిల్లింది. ముందుగా హారిస్ రవూఫ్ తన ఫాస్ట్ బంతులతో ఆస్ట్రేలియా మిడిల్ ఆర్డర్‌ను కూలగొట్టాడు. ఈ రైట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ జోష్ ఇంగ్లిస్, మార్నస్ లాబుస్‌చాగ్నే, ఆరోన్ హార్డీ, గ్లెన్ మాక్స్‌వెల్, పాట్ కమిన్స్‌లను పెవిలియన్ కు చేర్చాడు. హారిస్ రౌఫ్ ఆస్ట్రేలియాపై తన అత్యుత్తమ వన్డే ప్రదర్శనను అందించాడు. అతను కేవలం 8 ఓవర్లు వేసి 29 పరుగులిచ్చి 5 వికెట్లను నేలకూల్చాడు. అంతేకాదు అడిలైడ్ మైదానంలో ఏ పాకిస్తానీ ఫాస్ట్ బౌలర్‌కైనా ఇదే అత్యుత్తమ ప్రదర్శన. ఆ తర్వాత పాకిస్థాన్ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ సామ్ అయ్యూబ్ కేవలం 71 బంతుల్లో 82 పరుగులు చేశాడు. తన ఇన్నింగ్స్‌లో 6 సిక్సర్లు, 5 ఫోర్లు బాదాడు. స్టార్క్, హేజిల్‌వుడ్, పాట్ కమిన్స్, జంపా వంటి బౌలర్లను ఎవరిని విడిచిపెట్టలేదు. అయుబ్ అబ్దుల్లా షఫీక్‌తో కలిసి 122 బంతుల్లో 137 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడం ద్వారా ఆస్ట్రేలియాను మ్యాచ్ నుండి పాకిస్థాన్ ను విజయ తీరాలకు చేర్చాడు. సామ్ అయ్యూబ్ తర్వాత, అబ్దుల్లా షఫీక్ కూడా అద్భుత అర్ధ సెంచరీ ఇన్నింగ్స్ ఆడాడు. షఫీక్ 64 పరుగులతో నాటౌట్‌గా నిలవగా, బాబర్ ఆజం కూడా 15 పరుగులతో అజేయంగా నిలిచాడు. చివరి వన్డే ఆదివారం పెర్త్‌లో జరగనుంది. ఇది సిరీస్ డిసైడర్ గా మారింది.



## రిటైర్మెంట్‌పై మహ్మద్ నబీ కీలక నిర్ణయం!

అఫ్ఘానిస్థాన్ స్టార్ ఆల్‌రౌండర్ మహ్మద్ నబీ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ వన్డేలకు రిట్కెర్మెంట్ ప్రకటించాడు. 2025లో పాకిస్తాన్ వేదికగా జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత వన్డేలకు విడ్కోలు పలకనున్నట్లు తెలిపాడు. ఈ విషయాన్ని అఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ నసీబ్ ఖాన్ క్రిక్‌బజ్‌కి ధృవీకరించారు. నబీ టీ20ల్లో మాత్రం కొనసాగనున్నాడు. 'మహ్మద్ నబీ వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలకాలనుకుంటున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అవి నిజమే. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత అతడు రిట్కెర్ అవుతాడు. ఇప్పటికే అఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డు దృష్టికి ఈ విషయాన్ని నబీ తీసుకొచ్చాడు. ఇదే విషయంను కొన్ని నెలల కిందటే నాకు చెప్పాడు. నబీ నిర్ణయాన్ని మేం స్వాగతిస్తున్నాం. టీ20ల్లో మాత్రం నబీ కొనసాగుతాడని ఆశిస్తున్నాం' అని నసీబ్ ఖాన్ క్రిక్‌బజ్‌తో అన్నాడు. 2009లో అఫ్ఘానిస్థాన్ తరఫున క్రికెట్ అరంగేట్రం చేసిన మహ్మద్ నబీ.. 165 వన్డేల్లో 3549 పరుగులు, 171 వికెట్లు పడగొట్టాడు. వన్డే ప్రపంచ కప్‌లో ఇంగ్లండ్, పాకిస్తాన్‌లపై అఫ్ఘాన్ చారిత్రత్మక విజయాలు సాధించడంలో నబీది కీలక పాత్ర. యువ ఆటగాళ్లకు అవకాశం ఇచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఇప్పటికే టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఇక పొట్టి ఫార్మాట్‌లో టీ20 ప్రపంచకప్ 2026 వరకు కొనసాగే అవకాశముంది.

# టీమిండియాకు కీలక సలహా ఇచ్చిన కపిల్ దేవ్

ఇటీవల స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో ఆతిథ్య భారత్ అవమానకర రీతిలో 0-3 తేడాతో ఓడిపోయిన విషయం తెలిసింది. వైట్‌వాష్‌కు గురవడంతో జట్టుపై తీవ్రమైన విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా భారత బ్యాటర్లు, స్పిన్నర్లపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీనియర్ బ్యాటర్లుగా జట్టులో కొనసాగుతున్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలపై కూడా అభిమానులు, మాజీలు, నిపుణులు మండిపడుతున్నారు. ఇలాంటి సమయంలో భారత మాజీ క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ టీమిండియా క్రికెట్లు కీలకమైన సందేహాన్ని ఇచ్చాడు. ప్రాక్టీస్ చేయడం ఒక్కటే బ్యాటర్లు మెరుగుపడేందుకు ఉన్న ఏకైక మార్గమని అభిప్రాయపడ్డాడు. ఆటగాళ్లు తిరిగి బేసిక్స్‌కు వెళ్లాలని సలహా ఇచ్చాడు."బేసిక్స్‌కి తిరిగి వెళ్లండి. ప్రాక్టీస్ ప్రాక్టీస్ అండ్ ప్రాక్టీస్. రూమ్‌లో కూర్చొని మెరుగవుతామంటే అది జరిగే పనికాదు. మీరు కష్టకాలంలో ఉన్నారనుకుంటే ప్రాక్టీస్ ఎక్కువగా చేయండి. ఎంత ఎక్కువ ప్రాక్టీస్ చేస్తే అంత మంచిది" కపిల్ దేవ్ సూచించాడు. ఈ మేరకు 'క్రికెట్ నెక్ట్స్'తో మాట్లాడాడు. భారత జట్టులో మహ్మద్ షమీ లేకపోవడం



తో ఒక టెస్ట్‌లో 20 వికెట్లు తీయడం టీమిండియాకు అతిపెద్ద సవాలు అని ఆస్ట్రేలియా మాజీ దిగ్గజం రికీ పాంటింగ్ వ్యాఖ్యానించాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా 3-1తో కైవసం చేసుకుంటుందని జోస్యం చెప్పాడు. 2018-19, 2020-21లో భారత్ సాధించిన చారిత్రాత్మక విజయాలకు ఆసీస్ జట్టు ముగింపు పలుకుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో 0-3 తేడాతో చారిత్రాత్మక రీతిలో ఓడిపోయిన భారత్‌ను ఓడిరచేందుకు ఆస్ట్రేలియాకు మంచి అవకాశం ఉందని పాంటింగ్ విశ్లేషించాడు. ఐసీసీ రివ్యూ షోలో రికీ పాంటింగ్ మాట్లాడాడు. భారత్‌ను ఓడిరచే అవకాశాలు మునపటి కంటే ఇప్పుడే అధికంగా ఉన్నాయన్నారు. గాయం కారణంగా షమీ గత నవంబర్ నుంచి దూరంగా ఉన్నాడని పాంటింగ్ గుర్తు చేశాడు. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, ప్రసిద్ కృష్ణ, అన్‌క్యాప్డ్ ప్లేయర్ హర్షిత్ రాణాలతో కూడిన భారత బౌలింగ్ దళంలో షమీ లేకపోవడం పెద్ద లోటును మిగిల్చిందని విశ్లేషించాడు. "షమీ లేకుండా భారత్ ఒక టెస్ట్ మ్యాచ్‌లో 20 వికెట్లు తీయడం అతిపెద్ద సవాలుగా నేను భావిస్తున్నాను. 5 టెస్టుల్లో ఎక్కడో ఒక్కటి మాత్రమే భారత్ గెలిచే అవకాశం ఉంటుంది. ఆస్ట్రేలియాను స్వదేశంలో ఓడించడం చాలా కష్టతరమైన విషయం" అని పాంటింగ్ పేర్కొన్నాడు.

## రికార్డుల వేట మొదలు పెడితే.. సౌత్ ఆఫ్రికా గల్లంతే..

సూర్య కుమార్ ఆధ్వర్యంలో టీమిండియా ఇప్పటికే సౌత్ ఆఫ్రికా వెళ్లిపోయింది. తొలి మ్యాచ్ డర్బన్ వేదికగా మొదలవుతుంది. శుక్రవారం రాత్రి 8:30 నుంచి మ్యాచ్ ప్రారంభమవుతుంది. టి20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్లో దక్షిణాఫ్రికాను ఓడిరచి భారత్ సిరీస్ సొంతం చేసుకుంది. ఈ సిరీస్ లోనూ అదే జోరు కొనసాగించాలని భారత్ భావిస్తోంది. గత రికార్డుల పరంగా చూసుకుంటే భారత్ హాట్ ఫేవరెట్ గా కొనసాగుతోంది. అయితే టి20 వరల్డ్ కప్ ఫైనల్ లో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని దక్షిణాఫ్రికా భావిస్తోంది. భారత జట్టుకు గట్టి పోటీ ఇవ్వాలని యోచిస్తోంది. ఈ సిరీస్ లో టీమిండియా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ అనేక రికార్డులు బద్దలు కొడతాడని అభిమానులు అంచనా వేస్తున్నారు. సూర్య కుమార్ యాదవ్ 2021లో పొట్టి ఫార్మాట్ లో ప్రవేశించాడు. ఇప్పటివరకు 74 మ్యాచ్ లు ఆడాడు. 2,544



రన్స్ చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. 21 హాఫ్ సెంచరీలున్నాయి. సూర్య కుమార్ యాదవ్ ఇప్పటివరకు సౌత్ ఆఫ్రికా పై 346 రన్స్ చేశాడు. అతడు ఏడు మ్యాచ్లలో ఆడి ఈ ఘనత సాధించాడు. 175.63 స్ట్రైక్ రేట్ కొనసాగిస్తున్నాడు. ఇంకొక 107 పరుగులు చేస్తే సూర్య కుమార్ యాదవ్ టి20లలో సౌత్ ఆఫ్రికాపై హైయెస్ట్ స్కోర్ చేసిన ఆటగాడిగా నిలుస్తాడు. అయితే ఈ లిస్టులో సౌత్ ఆఫ్రికా ఆటగాడు డేవిడ్ మిల్లర్ 452 రన్స్ తో టాప్ ప్లేస్ లో ఉన్నాడు.. టి20లలో సూర్యకుమార్ యాదవ్ ఇప్పటివరకు నాలుగు శతకాలు సాధించాడు. సౌత్ ఆఫ్రికా జట్టుతో జరిగే సిరీస్లో మరో రెండు సెంచరీలు చేస్తే, టి20 క్రికెట్లో హైయెస్ట్ సెంచరీలు చేసిన ఆటగాడిగా రికార్డ్ సృష్టిస్తాడు. ఇక ఈ లిస్టులో మాక్స్ వెల్ 5, రోహిత్ 5 సెంచరీలతో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు.. ఒకవేళ ఒక సెంచరీ చేసినప్పటికీ సూర్యకుమార్ యాదవ్ వారి సరసన చేరతాడు. దూకుడ్కెన బ్యాటింగ్.. బలమైన షాట్లు కొట్టే సూర్య కుమార్ యాదవ్.. ఈ సిరీస్ లో అద్భుతంగా రాణిస్తాడని అభిమానులు అంచనా వేస్తున్నారు. సూర్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో టీమిండియా ఇప్పటివరకు రెండు టి20 సిరీస్ లు సొంతం చేసుకుంది.



## కెప్టెన్‌తో వాగ్వాదం చేయడంతో వేటు..

మైదానంలోనే కెప్టెన్‌తో వాగ్వాదానికి దిగి విమర్శలు ఎదుర్కొంటున్న విండీస్ పేసర్ అల్జారీ జోసెఫ్ కు ఆ దేశ క్రికెట్ బోర్డు షాక్ ఇచ్చింది. రెండు మ్యాచుల్లో ఆడకుండా నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇంగ్లండ్‌తో జరిగిన మూడో వన్డే మ్యాచ్‌లో కెప్టెన్ షై హోప్‌తో ఫీల్డింగ్ సెటప్ విషయంలో అల్జారీ గొడవకు దిగాడు. తన ఓవర్ ముగిసిన వెంటనే డగౌట్‌కు వెళ్లిపోయాడు. దీంతో కాసేపు వెస్టిండీస్ 10 మందితోనే ఆడాల్సిన పరిస్థితి ఎదురైంది. అనంతరం మైదానంలోకి వచ్చిన అల్జారీ మళ్లీ బౌలింగ్ చేశాడు. ఆ సమయంలో ఫీల్డింగ్ తప్పిదాలకు పాల్పడ్డాడు. పది ఓవర్లు వేసిన జోసెఫ్ 45 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. కానీ, దీనిపై మ్యాచ్ అనంతరం ప్రధాన కోచ్ డారెన్ సామీ అసహనం వ్యక్తంచేశాడు. ఇలాంటి వాటిని ప్రోత్సహించనని గట్టిగా బదులిచ్చాడు. జోసెఫ్ కూడా తన ప్రవర్తనపై క్షమాపణలు తెలిపాడు. అయినా సరే, మైదానంలో జరిగిన దానిపై క్రికెట్ బోర్డు తీవ్రంగా స్పందించింది. "అల్జారీ జోసెఫ్ ప్రవర్తన నిబంధనలకు విరుద్ధం. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించకపోతే ఎంతటి వారిపైనైనా చర్యలు తప్పవు. మున్ముందు ఎవరూ ఇలాంటి తప్పిదాలకు పాల్పడకుండా ఉండాలనే ఉద్దేశంతో జోసెఫ్ విషయంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. తదుపరి రెండు మ్యాచుల్లో ఆడకుండా బ్యాన్ విధిస్తున్నాం" అని విండీస్ క్రికెట్ బోర్డు వెల్లడిరచింది. డారెన్ సామీ మాట్లాడుతూ.. "బౌలర్ ప్రవర్తన ఆమోదయోగ్యం కాదు. మైదానంలో మనమంతా స్నేహితులుగా పోరాడాలి. నా హయాంలో ఇలాంటి సంప్రదాయాలను అస్సలు అనుమతించను. దీని గురించి జట్టు సమావేశాల్లోనూ చర్చిస్తాం" అని తెలిపాడు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
Movie Time మూవీ టైమ్



## ప్రేక్షకుల ముందుకు ఇడ్లికడైతో ధనుష్

### ఫస్ట్‌లుక్ రిలీజ్

ఈ ఏడాది రాయన్‌తో హీరో కమ్ డైరెక్టర్‌గా సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్న కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. కాంపౌండ్ నుంచి వస్తోన్న మరో చిత్రం ఇడ్లికడై. ఈ చిత్రం షూటింగ్‌ను సైలెంట్‌గా మొదలు పెట్టి ఇప్పటికే అభిమానులకు సర్‌ప్రైజ్ చేశాడు ధనుష్. 4గా వస్తోన్న ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది. తాజాగా సినిమా విడుదల తేదీ ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ మూవీని 2025 ఏప్రిల్ 10న విడుదల చేయనున్నారు. తాటాకుల పైకప్పుతో ఉన్న చిన్న రూం వైపు నడుచుకుంటూ వెళ్తున్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇంతకీ ఈ సారి ఎలాంటి స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ మూవీలో అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తిరు సినిమా తర్వాత ధనుష్, నిత్యమీనన్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి.

## ఐటెమ్ సాంగ్‌లో శ్రీలీల

### పుష్ప-2 ఇక రచ్చరచ్చే

తెలుగు ప్రజలతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాంచైజీ మూవీలో టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారని తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో స్పెషల్ సాంగ్‌కు సంబంధించిన వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ పాటలో ముందు శ్రద్ధాకపూర్‌ను అనుకోగా వర్కవుట్ కాకపోవడంతో శ్రీలీలను తీసుకున్నారని తెలిసిందే. తాజాగా శ్రీలీల సాంగ్ షూట్‌లో జాయిన్ అయిందట. రిలీజ్ డేట్‌ను దృష్టిలో పెట్టుకుని జెట్ స్పీడులో సాంగ్ చిత్రీకరిస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ పాట కోసం వారం రోజుల తీసుకోబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. గుంటూరు కారం తర్వాత చేస్తున్న రెండో పెద్ద సినిమా కావడం శ్రీలీలకు బాగా కలిసొస్తుందని అభిప్రాయపడుతున్నారు ట్రేడ్ పండితులు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## కియారా అద్వానీ హొయలు

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కియారా అద్వానీ. ఈ భామ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో పోషిస్తున్న గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. నవంబర్ 9న లక్నోలో గేమ్ ఛేంజర్ టీజర్ గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్న విషయం తెలిసిందే. నవంబర్ 9న మూడు రాష్ట్రాలు 11 థియేటర్లలో సాయంత్రం 4:30 గంటల నుంచి సెలబ్రేషన్స్ ఉండబోతున్నాయని తెలియజేశారు. మరోసారి టీజర్ డేట్ గుర్తు చేస్తూ కియారా అద్వానీ లుక్ విడుదల చేశారు మేకర్స్. నీలం రంగు కాస్ట్యూమ్స్‌లో హొయలుపోతూ అందాలు ఆరబోస్తున్న లుక్ నెట్టింట హల్‌చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ చిత్రంలో రాజోలు సుందరి అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



## ప్రభాస్‌తో మరో మూడు భారీ సినిమాలు

### అధికారికంగా ప్రకటించిన హొంబలే ఫిల్మ్స్

ప్రభాస్ కెరీర్‌లో బాహుబలి హిట్ తర్వాత కొన్ని రోజులు ఫ్లాప్స్ సతమతయ్యాడు. ఒక్క బ్లాక్ బస్టర్ హిట్ ఇవ్వండి ఎవరైనా అంటూ డార్లింగ్ ఫ్యాన్స్ కసి తీరా కోరుకున్నారు. ఆ క్రమంలోనే వచ్చిన మూవీ 'సలార్'. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కాటేరమ్మ జాతర చేసి కలెక్షన్ల బ్లడ్ సునామీని సృష్టించింది. తర్వాత ప్రభాస్ 'కల్కి'తో మరో బ్లాక్‌బస్టర్ అందుకొని టాలెంటెడ్ డైరెక్టర్లతో వరుస సినిమాలు చేస్తుండటంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోయారు. ఈ ఆనందాన్ని రెట్టింపు చేస్తూ.. 'సలార్' మూవీ నిర్మాతలు అదిరిపోయే అప్డేట్ అందించారు. అది 'సలార్ 2' గురించేమో అని భ్రమపడకండి, అంతకు మించిన అప్డేట్. ఇంతకీ ఆ అప్డేట్ ఏంటంటే.. ప్రభాస్ కెరీర్ కాస్త ఇబ్బందులో ఉన్నపుడు డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హొంబలే ఫిల్మ్స్ నిర్మించిన 'సలార్' సినిమా ఎంత రిలీఫ్ ఇచ్చిందో అందరికి తెలిసిందే. అయితే మరోసారి ప్రభాస్ ఫ్యాన్స్‌కి బిగ్ ట్రీట్ ఇవ్వడానికి హొంబలే ఫిల్మ్స్ ఎవరు ఊహించని ప్లాన్ చేసింది. ప్రభాస్‌తో ఏకంగా వరుసగా మూడు సినిమాలు ప్లాన్ చేసింది. ఈ మూడు సినిమాలని 2026, 2027, 2028లలో రిలీజ్ చేయనున్నట్లు అఫీషియల్‌గా ప్రకటించింది. 'సలార్ 2' రిలీజ్‌తో ఈ జర్నీ ప్రారంభం అవుతుందని తెలిపింది.

